విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 10 సెప్టెంబరు 2025 8 పేజీలు

సురవరం జీవితం యువతకు ఆదర్శం

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - ఏలూరు : సీపీఐ మాజీ జాతీయ నాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి జీవితం నేటి యువతకు ఆదర్శమని ఆ పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ మంగళవారం స్థానిక మీసేవ కేంద్రంలో జిల్లా సమితి సభ్యుడు టీవీఎస్ రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి ▶మిగతా 2లో..

కూటమిలో కొట్లాట

- రోడ్డుపై బాహాబాహి
- జనసేన నాయకులపై తెలుగు తమ్ముళ్ల పిడిగుద్దులు

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుల పై పార్టీ కార్యాలయం సాక్షిగా టీడీపీకి చెందిన కొంతమంది యువకులు పిడిగుద్దులతో దాడి చేశారు. ఈ దాడిలో పలువురు జనసేన యువ నాయకులు తీవ్రంగా గాయపడ్డారు. గొడవ పూర్వాపరాలకు వెళితే స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కొవ్వూరు మండలం దొమ్మేరులో మూడు రోజుల క్రితం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో అభివృద్ధి పనులకు తమకు సమాచారం ఇవ్వడం లేదని జనసేన నాయకులు ఆగ్రహించినట్లు సమాచారం. జనసేన నాయకులను కొవ్వూరు టిడిపి కార్యాలయానికి పిలి పించినట్లు తెలుస్తోంది. కార్యాలయానికి జనసేన

యువ నాయకులు రాగా వారిపై టిడిపి నాయకుల సమక్షంలోనే పార్టీ కార్యాలయ ఆవరణలో దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు జనసేన యువ నాయకులు చెబుతున్నారు. ఈ సంఘటన లో జనసేన మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగుమళ్ల స్వామి, కొవ్వూరు మండల జనసేన ప్రధాన కార్యదర్శి మైగాపుల బాలకృష్ణ తీవ్రంగా గాయపడ్డారు. వారిపై దాడి చేయడమే కాక మీరెంత.. మీ పార్టీ ఎంత అని టీడీపీకి చెందిన వారు మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇంత ఘర్షణ జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే టిడిపి కార్యాలయంలోనే ఉన్నారని జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. మొదటినుంచి అట్టు ముక్కగా ఉన్న జనసేన, టీడీపీల బంధం ఇప్పుడు బహిర్గతమైందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

వీధి రౌడీల్లా వెంటాడి కొట్టడం అమానుషం

టీడీపీ కార్యాలయం వద్ద ఘర్షణ జరిగిన తర్వాత తాము నడిచి వెళ్ళిపోతుంటే ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆంజనేయ స్వామి ▶మిగతా 2లో..

రూ.300 కోట్లతో నిడదవోలు అభివృద్ధి

మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు సమగ్రాభివృద్ధే ధ్యేయంగా 15 నెలల కాలంలో దాదాపు రూ.300 కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో పత్రికా ప్రతినిధుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. నిడదవోలు శాసనసభ సభ్యుడిగా ఏడాది పాలనలో దాదాపు రూ.300 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మరో రూ.180 కోట్ల పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఏడాది కాలంలో నిడదవోలు పట్టణంలో రూ.105.80 కోట్ల నిధులతో ప్రజానీకానికి ఉపయోగపడే అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపాలిటీ సాధారణ నిధుల నుండి రూ.15.75 కోట్లతో 240 అభివృద్ధి పనులు ప్రారంభించగా రూ.8.12 కోట్లతో ఇప్పటికే 187 పనులు పూర్తిచేశామని స్పష్టం చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4.50

కోట్లు విడుదలయ్యాయని తద్వారా వ్యర్థాల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, డ్రైన్స్ శుభ్రత పనులు జరుగుతున్నాయన్నారు. దాంతో పాటు 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దు తామని, ఇప్పటికే ఆసుపత్రిలో ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయని వివరించారు. రహదారులు అభివృద్ధికి చిహ్నాలు అని విశ్వసించి నియోజకవర్గంలో రూ.52.09 కోట్ల అంచనా వ్యయంతో ఆర్ అండ్ బీ రోడ్లకు మరమ్మత్తులు, నిర్మాణాలు చేపట్టగా రూ.37.69 కోట్లతో 139.8 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. నిడదవోలు రూరల్, ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లోని ▶మిగతా 2లో..

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు

కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు బాల్య వివాహాలు అరికట్టడానికి జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమి సమావేశ మందిరంలో మంగళవారం మహిళా అభివృది, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల రక్షణ విభాగ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకం కింద జిల్లా బాలల సంక్షేమం, రక్షణ కమిటీపై నిర్వహించిన కన్వర్జెన్స్ సమావేశంలో

కలెక్టరు ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మిషన్ వాత్సల్య పథకం అమలుకు అధికారులు మరింత సమన్వయంతో పనిచేసి మంచి లక్ష్యాలను తీసుకురావాలన్నారు. సమాజంలో ▶మిగతా 2లో..

వాటర్ పంపింగ్ ప్లాంటులో

క్లోరిన్ గ్యాస్ లీక్...పలువురికి అస్వస్థత

విశాలాంధ్ర - యానాం : యానాం నియోజకవర్గంలోని కనకాల పేటలో వాటర్ ప్లాంట్‌లో క్లోరిన్ గ్యాస్ లీక్ అయి సుమారు 15 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈఈ, జేఈలతో పాటు పరిస్థితిని అదుపు చేసేందుకు వచ్చిన ఫైర్ సిబ్బంది, పలువురు సిబ్బంది, గ్రామస్తులు అస్వస్థతకు గురయ్యారు. ఎమ్మెల్యే, ఆర్ఏఓ సంఘటన స్థలాన్ని పరిశీలించి ▶మిగతా 2లో..

యూరియా తక్కువ వినియోగంతో ప్రయోజనాలు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ఎరువులు ఎంత తక్కువగా వినియోగిస్తే రైతులకు, రాష్ట్రానికి అంతగా ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం భీమవరం మండలం యనమదుర్రు గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "పొలం పిలుస్తుంది" కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని, ఈ పంట నమోదు, అధిక ఎరువుల వినియోగం అనర్ధాలు, పి.ఎం ప్రణామ్ తదితర కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తొలుత భోగి రెడ్డి కృష్ణమూర్తి పంట పొలం ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏ వెరైటీ

సాగు చేస్తున్నారు, ఎన్ని ఎకరాలు ఉంది, ఎకరాకి యూరియా ఎన్ని బస్తాలు వినియోగిస్తున్నారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమావేశంలో ఆమె మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి ఆధునిక పద్ధతులతో సేంద్రీయ పద్ధతులను మేళవించి పంటసాగును చేపట్టాలన్నారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా ఎరువుల లభ్యతపై రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో ఎప్పటికప్పుడు టెలి కాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమన్వయం చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో 42 డ్రోన్లు అందుబాటులో ఉంచామని, డ్రోన్ పోర్టల్‌లో రిక్వెస్ట్ పెట్టుకుని వినియోగించుకోవా లన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో ఎరువులు వాడకం తగ్గించడం కారణంగా 350 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటిని రైతుల ప్రయోజనాలకు పవర్ ట్రిల్లర్స్, డ్రోన్లు తదితర యంత్ర సామాగ్రిని కొని రైతులకు అందజేసినట్లు ▶మిగతా 2లో..

క్యాన్సర్ స్క్రీనింగ్‌పై శిక్షణ

విశాలాంధ్ర - ఏలూరు: ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో ఎన్ సి డి సి డి 4.0 సర్వేలో భాగంగా మంగళవారం క్యాన్సర్ స్క్రీనింగ్ పై అవగాహన కల్పిస్తూ దానికి సంబంధించిన శిక్షణ పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్లకు ఇచ్చినట్టు ఏఎన్ఎం లకు,ఎంఎల్ హెచ్‌పిలకు ఈ శిక్షణ కార్యక్రమం జరుగుతున్నదని డిఎంహెచ్ఓ డాక్టర్ పి.జె. అమృతం తెలిపారు. ప్రతి డివిజన్లో జంగారెడ్డిగూడెం డివిజన్‌కు సంబంధించి జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ లో నూజివీడు డివిజన్‌కు సంబంధించి నూజివీడు ఏరియా హాస్పిటల్ లో, ఏలూరు సంబంధించి ఏలూరు డిఎంహెచ్ఓ కార్యాల యంలో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శిక్షణ ఈనెల 27 వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ లలో శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ నరేంద్రకృష్ణ, డాక్టర్ హెలీనా, డాక్టర్ అరవింద్,పిహెచ్ సి డాక్టర్లు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమావేశం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం తాడేపల్లిగూడెం యూనిట్ సంఘ భవనంలో అధ్యక్షులు హరికుమార్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు హరి కుమార్, సహాధ్యక్షులు బాలకృష్ణ, ఉపాధ్యక్షులు ముత్యాల అర్జునరావు తదితరులు పెన్షనర్ల సమస్యలపై మాట్లాడారు. ప్రభుత్వం నుంచి పెన్షనర్ల కు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. సంఘ సభ్యులు సజ్జ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ. హెచ్ ఎస్. కార్డు పై వైద్య సేవలు సరిగ్గా అందటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ హెచ్ ఎస్ వైద్య సేవలు బలోపేతం చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. భవిష్యత్తులో సంఘ భవనం వద్ద పెన్షనర్ల వాహనములు పెట్టుకొనుటకు నిర్మించే షెడ్ కు అయ్యే ఖర్చు సుమారు రూ. 50 వేలు భరిస్తానని సంఘ కార్యవర్గ సభ్యులు గాజుల మురళీ కృష్ణ సభా ముఖంగా ప్రకటించినందుకు వారికి ధన్యవాదాలు తెలియచేసారు. సంఘ కోశాధికారి వంగపండు రామమోహనరావు సంఘ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టగా సదరు నివేదికతో సహా సంఘ కార్యదర్శి మూర్తి పలు తీర్మానాలు ఆమోదింపచేశారు.

వనజాక్షికి సత్కారం

విశాలాంధ్ర -భీమవరం : విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని, అటువంటి ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు సాధించడం గొప్ప విశేషమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన భీమవరంనకు చెందిన మూడెడ్ల వనజాక్షిని మంగళవారం ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరం ఎస్.యు.ఎస్ మున్సిపల్ హైస్కూల్లో గణిత ఉపాధ్యాయురాలు మూడెడ్ల వనజాక్షి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో భట్టిప్రోలు శ్రీనివాసరావు, వారణాసి రాధాకృష్ణ, మద్దుల రాము, వబిలిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అస్వస్థత (1వ పేజీ తరువాయి)

జరిగిన సంఘటనపై వివరాలు సేకరిస్తున్నారు. పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. యానాం శివారు కనకాలపేటలో ప్రజా పనుల శాఖ ద్వారా పరిసర ప్రాంత ప్రజలకు త్రాగునీటిని శుద్ధి చేసి సరఫరా చేసే వాటర్ ప్లాంట్‌లో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా క్లోరిన్ గ్యాస్ లీక్ అవడంతో పలువురు అస్వస్థతకు గురయ్యారు. ప్రజా పనుల శాఖ ఈఈ కాళ్ల నాగరాజు, జేఈలు బొద్దు ప్రసాద్, జ్యోతి రాజు, సంతోష్, సిబ్బంది, పరిస్థితిని అదుపు చేసేందుకు వచ్చిన ఫైర్ సిబ్బందితో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పలువురు అస్వస్థతకు గురయ్యారు. విషయాన్ని తెలుసుకున్న ప్రాంతీయ పరిపాలనాధి కారి అంకిత కుమార్, ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్, అశోక్ తదితరులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితులను సమీక్షించి పరిసర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు పంపించే విధంగా చర్యలు చేపట్టారు. వైద్య సిబ్బంది అంబులెన్స్ సర్వీస్ ఏర్పాట్లను తక్షణం ఏర్పాటు చేసి వికారం, వాంతులు, తలతిరగటం, ఊపిరి సలపని దగ్గు తదితర ఇబ్బందులు ఉన్న ప్రతి ఒక్కరిని యానాం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పుదుచ్చేరి ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఫోన్లో సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంత ప్రజలు పలువురు మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు చేపట్టాలని పరిసర ప్రాంత ప్రజలకు నష్ట పరిహారం అందించాలని పలువురు కోరారు.

ప్రయోజనాలు (1వ పేజీ తరువాయి)

తెలిపారు. ఒక యూరియా బస్తా అసలు ఖరీదు రూ.2,200 అవుతుందని, దీనిపై సబ్సిడీ రూ.1,985లను కేంద్ర ప్రభుత్వం అందించి, రైతుకు కేవలం రూ.270లకే అందజేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్. కే.ఏ.ఎస్.ఎస్. శ్రీనివాసరావు, ఏవోలు వైవిఎస్ ప్రసాద్, జెడ్ బాల నాగేశ్వరమ్మ, సర్పంచ్ బి.రామమూర్తి, ఎంపీడీవో ఎం.మురళి గంగాధర్ రావు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ భోగిరెడ్డి కృష్ణమూర్తి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు (1వ పేజీ తరువాయి)

నిరాదరణకు గురైన బాలలకు రక్షణ కల్పించి వారికి మిషన్ వాత్సల్య కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం, తదితర సౌకర్యాలను అందించి సమాజంలో వారిని అభివృద్ధి పథంలో నిలిపేందుకు మనమంతా సమష్టిగా కృషి చేయాలన్నారు. జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న 19 గృహాల మంజూరు కోసం సిఫార్సు చేసామన్నారు. అనుమతుల్లేని వసతి గృహ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టరు స్పష్టం చేశారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు 40 బాల్య వివాహాల కేసులు నమోదు చేసామన్నారు. ఫోక్సో చట్టం కింద ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు 83 కేసులు నమోదు కాగా 77 మందికి విద్యను కొనసాగించడానికి చర్యలు తీసుకున్నట్టు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ నక్కా సూర్య చంద్రరావు, ఐసిడియస్ పిడి ఎ.శారద, డిసిపివో సూర్య చక్రవేణి, కార్మిక శాఖ డిప్యూటి కమిషనరు పి.శ్రీనివాస్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి వై.విశ్వమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి (1వ పేజీ తరువాయి)

దాదాపు 40 గ్రామాల్లో మంత్రిగా తానే స్వయంగా పర్యటించి ప్రజలకు అవసరమైన 50 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి పనులను పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులు అత్యధికంగా మంజూరు చేయించుకున్న తొలి ఎమ్మెల్యే, మంత్రిని తాను అని చెప్పారు. సమిశ్రగూడెం సమీపంలోని గోదావరి కాలువపై శిథిలావస్థకు చేరిన హవలక్ గడ్డర్ వంతెనను ఆధునీకరించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ పర్సన్ భూపతి ఆదినారాయణ, జనసేన పార్టీ పట్టణ మండల అధ్యక్షులు రంగా రమేష్,పోలిరెడ్డి వెంకటరత్నం, డాక్టర్ తోపరాల కళ్యాణ చక్రవర్తి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కొట్లాట (1వ పేజీ తరువాయి)

గుడి వద్దకు వెళ్లగానే వెనకాలే వచ్చిన టీడీపీ గూండాలు తమను వెంటాడి తిరిగి కొట్టి గాయపరిచారని గాయపడిన జనసేన నాయకులు చెబుతున్నారు. అవసరమైతే తమ పదవులకు రాజీనామా చేస్తాము, కానీ పార్టీని చచ్చిపోయేంత వరకు వదలమని జనసేన నాయకులు చెబుతున్నారు.

ఉదయం వరకు కొనసాగిన నిరసన ..బుజ్జగింపు

జనసేన బాధితులు దొమ్మేరు గ్రామంలో టెంట్ వేసి నిరసన వ్యక్తం చేశారు. కొవ్వూరు ఎమ్మెల్యే అర్ధరాత్రి నుండి ఉదయం వరకు వారిని బుజ్జగించి సమస్యను పరిష్కరిస్తానని, సంబంధిత దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వగా జనసైనికులు నిరసనను విరమించారు.

మంత్రి దుర్గేష్ చెంతకు పంచాయితీ

టీడీపీకి చెందిన వ్యక్తులు తమపై దాడి చేసిన ఉదంతాన్ని జిల్లా మంత్రి, జనసేనకు చెందిన కందుల దుర్గేష్‌కు వివరించామని జనసేన నాయకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో జనసేన అధిష్టానం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందోనని పలువురు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

యువతకు ఆదర్శం (1వ పేజీ తరువాయి)

జీవితం నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. విద్యుత్ ఉద్యమంలో బషీర్బాగ్ దగ్గర ప్రజలతో కలిసి పోరాటంలో పాల్గొన్న సందర్భంగా వారి దగ్గర నుంచి తుపాకీ తూట వెళ్ళినప్పుడు ఒక విలేఖరి మీకు ఏమైనా అయితే ఏమిటి పరిస్థితి అన్నప్పుడు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మరణంతోనైనా ఈ విద్యుత్తు ధరలు తగ్గేవి కదా అని నవ్వుతూ సమాధానం చెప్పారన్నారు. వారి జీవితం పూర్తిగా త్యాగాలతో ముడిపడి ఉన్నదని,వారి భౌతిక దేహాన్ని వైద్య విద్యార్థుల నిమిత్తం దానం చేశారని పేర్కొన్నారు. వారి సతీమణి విజయలక్ష్మి ఆమెకు వంశపారం పర్యంగా వచ్చిన సుమారు నాలుగున్నర ఎకరాల భూమిని యువతకు, విద్యార్థులకు ఉపయోగపడేలా చేయమని కోరారని, వారిని చూసి ప్రస్తుత నాయకత్వం యువత నేర్చుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సాయన్న కనకరాజు, బి ఎస్ సాగర్, రామలక్ష్మి, యేసు పాదం, ప్రముఖ బుర్రకథ కళాకారుడు, ప్రజానాట్యమండలి జిల్లా గౌరవాధ్యక్షులు సబ్బి కనకరావు, మరో బుర్రకథ కళాకారుడు వీరమల్ల సత్యనారాయణ, రైతు వెంకటేశ్వరరావు, కళాకారులు, పార్టీ కార్యకర్తలు, సురవరం సుధాకర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు. ఇబ్రహీం వందన సమర్పణ చేశారు.

ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

రహదారి అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-లింగపాలెం: రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన చేస్తుందని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామాలలో అన్ని సదు పాయాలు కల్పించాలనే ధ్యేయంతో చర్యలు చేపట్టారని తెలిపారు.గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన రహదారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. దీనిలో భాగంగా లింగపాలెం నుంచి టి.సి.హెచ్.ఆర్. పాలెం, కొనిజెర్ల వెళ్లే రహదారి నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు ఎమ్మెల్యే మంగళవారం శంకు స్థాపన చేశారు. రూ.3.75 కోట్లతో ఆరు కిలోమీటర్ల రహదారిని నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు నజీముల్లాషా, వాణి, జగన్నాథరావు మండలంలోని సహకార సంఘం అధ్యక్షులు మోరంపూడి మల్లికార్జునరావు, గరిమెళ్ళచలపతి, నిమ్మగడ్డ సుధా, ఇనుగంటి దినేష్, మండలపు లక్ష్మణ్ ప్రతాప్(నాని) కూటమి నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కల్తీ మద్యం అమ్మకాలు జరగడం లేదు

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎటువంటి కల్తీ మద్యం అమ్మకాలు జరగడంలేదని ఎక్సైజ్ సీఐ కె.శ్రీను బాబు తెలిపారు. మంగళవారం ఆయన జంగారెడ్డిగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు నెలలో జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామంలో 219 మద్యం సీసాలతో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి వారిని రిమాండ్‌కు పంపించామన్నారు. తదుపరి విచారణలో సదరు మద్యం సీసాలకు మూతలను సప్లై చేసిన విజయవాడకు చెందిన మరొక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించామని తెలిపారు. ఆ ముద్దాయిలను పోలీస్ కస్టడీలో విచారించామని సదరు కేసులో పట్టుబడిన మద్యంలో ఎటు వంటి వేరే రసాయనిక పదార్థాలు కలుపబడలేదని సీసాలోని కొంత నీటితో మాత్రమే నింపారని, కాకినాడ గవర్నమెంట్ రీజనల్ ప్రొహిబిషన్,ఎక్సైజ్ లాబరేటరీ వారు నివేదిక అందించారని ఎక్సైజ్ సీఐ శ్రీనుబాబు తెలిపారు. జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో నిరంతరం దాడులు జరుపుతున్నామని ఈ సంవత్సరం ఆగస్టు వరకు నాటు సారా కేసులు 29, బెల్లంఊట కేసులు 12, అనధికార మద్యం అమ్మకాలు కేసులు 42, సుంకం చెల్లించని మద్యం అనగా ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొని వచ్చే మద్యం కేసులు 20, ఇతరత్రా కేసులు 14, వెరసి మొత్తం 117 కేసులు నమోదు చేసామని, 113 మంది వ్యక్తులను అరెస్టు చేసామని 4 వాహనాలను సీజ్ చేసామని తెలియజేశారు.

మండలంలో 90 మెట్రిక్ టన్నుల యూరియా

విశాలాంధ్ర -భీమడోలు: మండలంలో సార్వాసాగుకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని మండల వ్యవసాయ అధికారిణి ఉషారాణి అన్నారు. మంగళవారం భీమడోలు మండలంలోని పలు సొసైటీలను ఏవో సందర్శించి యూరియా పంపిణీ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ భీమడోలు మండలంలోని మొత్తం ఐదుసొసైటీలు, 14ప్రయివేటు షాపులలో మొత్తంగా 90మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, అసత్య ప్రచారాలు నమ్మి రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు.

భీమవరం ఏఎంసీలోనే కలెక్టరేట్ నిర్మించాలి

సీపీఐ పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు

విశాలాంధ్ర -భీమవరం: ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా డబ్బుందన్న అహంతో భీమవరం నుంచి కలెక్టరేట్‌ను తరలించుకుపోవడం సబబు కాదని జి.ఓ. 124 ప్రకారం భీమవరం అగ్రికల్చరల్ మార్కెట్ యార్డులో గతంలో కేటాయించిన 20 ఎకరాల విస్తీర్ణంలోనే కలెక్టరేట్ నిర్మించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు. భీమవరం మార్కెట్ యార్డులోనే కలెక్టరేట్‌ను నిర్మించాలని డిమాండ్ చేస్తూ జవ్వాది సత్తిబాబు, రాట్నాల శ్రీనివాసరావు చేపట్టిన 56 గంటల నిరవధిక నిరాహార దీక్షకు చెల్లబోయిన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ నిర్మాణానికి టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా పాలనను ఉండి మండలం తరలించడానికి జరుగుతున్న శతవిధాల ప్రయత్నాలను ఆయన తప్పు పట్టి ప్రజలను ఇబ్బంది పెట్టే చర్యని పేర్కొన్నారు. దీనిపై ప్రజా ప్రతినిధులు ప్రజల్లో అపోహలు, గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమవరం మార్కెట్ యార్డు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి వచ్చే రహదారులకు కనెక్టివిటీ ఉందని పట్టణంలోని బస్ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్‌లకు దగ్గరగా మార్కెట్ యార్డు అందరికీ అనువుగా ఉంటుందని గుర్తు చేశారు. ప్రజాభిప్రాయం మేరకు మార్కెట్ యార్డులోనే కలెక్టరేట్ ను అతి త్వరలో ప్రారంభించాలని చెల్లబోయిన డిమాండ్ చేశారు.

పార్టీ ఉనికి కోసమే వైసీపీ డ్రామాలు

ఎంపీ పుట్టా మహేష్ కుమార్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు: వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ ఐదేళ్ల అరాచకాలకు విసిగి పోయిన ఏపీ ప్రజలు ఆ పార్టీని ఘోరంగా ఓడించారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను మీడియా ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు వంటి ఒక సీనియర్, విజనరీ లీడర్‌ను, వైసీపీ పెద్దలు కేవలం వారి ఆనందం కోసం తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేసినప్పుడు ఎంతో బాధపడ్డామన్నారు. నాడు వైసీపీ చేసిన అరాచకాలకు ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని, అయినప్పటికీ తమ అస్తిత్వాన్ని కాపాడు కోవడం కోసం లేని సమస్యలను సృష్టిస్తూ అన్నదాత పోరు పేరుతో ఆందోళనలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు పరిశ్రమలు, ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో వెళుతుంటే చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు కేవలం తమ ఉనికి చాటుకోవడానికి అసత్య ప్రచారాలతో శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విమర్శించారు.

డ్రగ్స్ నివారణపై అవగాహన

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్ష డ్రగ్ డిఎడిక్షన్ సెంటర్ ఆధ్వర్యంలో ఆల్కహాల్, డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించేందుకు ఆటో డ్రైవర్లకు యాగర్లపల్లిలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సైకాలజిస్ట్ టి. గంగాధర్ మాట్లాడుతూ మత్తు మందులు శరీరాన్ని, మనసును నాశనం చేస్తాయన్నారు. వ్యసనాల బారిన పడితే కుటుంబ జీవితం, ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటా యన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తే చెడు అలవాట్లు దరిచేరవన్నారు. డ్రగ్స్ వాడకం, రవాణా రెండూ నేరాలేనన్నారు. నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.కౌన్సెలర్ పార్ల వెంకటేష్, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు కటెద్ది వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎరువుల వినియోగంపై విస్తృతంగా అవగాహన కలిగించాలి

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర -ఏలూరు: మోతాదుకు మించి ఎరువుల వినియోగం వలన కలిగే అనర్థాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కలిగించాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువుల సరఫరా, పంపిణీలపై మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఎరువులకు ఎటువంటి కొరతా లేదని,రైతుల అవసరాలకు సరిపడా ఉన్నాయని, అయినప్పటికీ సాగులో నిర్దేశించిన మోతాదుకంటే ఎక్కువ పరిమాణంలో ఎరువులు వినియోగం కారణంగా భూసారం దెబ్బతినడంతో పాటు, మనుషుల ఆరోగ్యాలకు ఎన్నో దుష్ప్రభావాలు కలుగుతాయన్న విషయాలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో ఏ పంటకు ఏ రకమైన ఎరువులు ఏ మోతాదులో ఏ విధంగా ఎరువులు వినియోగించాలనే అంశంపై రైతు సేవా కేంద్రాలలో రైతులకు అవగాహన కలిగించాలని, ఈ అంశంపై ముద్రించిన వాల్ పోస్టర్లు, కరపత్రాల ద్వారా రైతులకు తెలియజేయాలని కోరారు. ఎరువుల పంపిణీలో ఎదురయ్యే ఆన్లైన్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లాలోని సొసైటీల కార్యదర్శులతో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ వ్యవసాయాధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ బాషా, జిల్లా సహకార అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ సిహెచ్. ప్రసాద్ గుప్త, మండల వ్యవసాయ శాఖాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

షిఫ్ట్ ఆపరేటర్లను డీఈఈ వేధించడం తగదు

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్

విశాలాంధ్ర -జంగారెడ్డిగూడెం : విద్యుత్తు సబ్ స్టేషన్‌లో పనిచేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లను జంగారెడ్డిగూడెం డీఈఈ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ,ఇది తగదని యుఇసిడబ్ల్యుయుహెచ్-176 (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.బాలకాశి పేర్కొన్నారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) జంగారెడ్డిగూడెం డివిజన్ సమావేశం జంగారెడ్డిగూడెం పట్టణంలోని టౌన్ హాలులో డివిజన్ అధ్యక్షులు దొండపాటి నాగేంద్ర అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకాశి మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆయన పరిధిలోని షిఫ్ట్ ఆపరేటర్లను భయభ్రాంతులకు గురి చేస్తూ ఫీల్డ్ వర్క్‌లకు పంపిస్తున్నారని, దీనివల్ల షిఫ్ట్ ఆపరేటర్లు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. షిఫ్ట్ ఆపరేటర్లను ఫీల్డ్ వర్క్ లకు ఉపయోగించుకోవద్దని ఈపీడీసీఎల్ సిఎండి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ జంగారెడ్డిగూడెం డిఈఈ అవేమీ పట్టించుకోకుండా ఇష్టానుసారంగా షిఫ్ట్ ఆపరేటర్లను ఇబ్బందులకు గురి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ఉన్నతాధికారులు కలగజేసుకొని ఈ సమస్యను పరిష్కరించా లని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కామన సంజయ్ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ డిఈఈ వేధింపుల వలన షిఫ్ట్ ఆపరేటర్లకు ఎటువంటి ప్రమాదం జరిగినా ఆయనే బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. షిఫ్ట్ ఆపరేటర్లకు యూనియన్ ప్రతిక్షణం అండగా ఉంటుందని అన్నారు. ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి కూన పాముల విగ్నేష్ మాట్లాడుతూ ఒక్కొక్క సబ్ స్టేషన్ లో నలుగురు షిఫ్ట్ ఆపరేటర్స్ పనిచేస్తున్నారని వారితోపాటు నైట్ వాచ్ మెన్ ను కూడా నియమించాలని, వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి కుంచె వసంతరావు మాట్లాడుతూ ప్రమాదకరమైన ప్రదేశంలో విధులు నిర్వహిస్తున్న షిఫ్ట్ ఆపరేటర్స్ ని హెవీ స్కిల్డ్ వర్కర్స్ గా గుర్తించి స్కిల్డ్ వర్కర్స్ వేతనాలు ఇవ్వాలని , విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న జూనియర్ లైన్మెన్ పోస్టుల నియామకాల్లో షిఫ్ట్ ఆపరేటర్లకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కే హనుమంతరావు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ్రెడ్డి చంద్రశేఖర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలిన సత్యనారాయణ, కె.కృష్ణచైతన్య, ఎన్.నాగేంద్ర, కిషోర్, ఉమామహేశ్వరరావు, అంబేద్కర్, వినయ్, పి. సతీష్, పి. శ్రీనివాసరావు, ఏపీ ట్రాన్స్ కో, ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ మహేష్

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ఓటు వినియోగించుకున్నారు. ఈ ఎన్నిక కోసం ఇతర టిడిపి ఎంపీలతో కలిసి మంగళవారం పార్లమెంట్‌కు చేరుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంటు భవనంలోని ఎఫ్- 101 వసుధ హాలులో జరుగుతున్న పోలింగ్‌లో పాల్గొని ఓటు వేసారు. అంతకు ముందు ఉదయం 10 గంటలకు ప్రధాని మోదీ తొలి ఓటు వేశారు. అనంతరం తమకు కేటాయించిన సీరియల్ నంబర్ల ప్రకారం వివిధ పార్టీల ఎంపీలు వరుసగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

యూరియా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి

ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : యూరియా బ్లాక్ మార్కెట్‌లోకి వెళ్లకుండా పటిష్టచర్యలు చేపట్టాలని శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసీపీ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో శాసన మండలి సభ్యులు, ఏలూరు పార్లమెంట్ నియోజక వర్గ పరిశీలకులు వంక రవీంద్రనాథ్, చింతలపూడి నియోజకవర్గ కోఆర్డినేటర్ విజయరాజు, పోలవరం నియోజకవర్గం కోఆర్డినేటర్ బాలరాజు, కృష్ణ జిల్లా పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గుర్నాథరావు, కారుమూరి సునీల్, జీపీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో కలిసి ఆర్డీఓకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బ్లాక్ మార్కెట్‌లోకి యూరియా వెళ్లకుండా నియంత్రించాలని డిమాండ్ చేశారు. యూరియా కొరత ఉండదు అనే భరోసా రైతుకు కల్పించాలన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్లోకి వెళ్లడం వల్ల రైతులకు కొరత వచ్చిందని, వెంటనే ప్రభుత్వం దీనిని నిరోధించాలని డిమాండ్ చేశారు. చింతలపూడి, పోలవరం రెండు నియోజకవర్గాలనుండి రైతులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేలంగి నరసింహారావుకు సత్కారం

విశాలాంధ్ర -భీమవరం : తెలుగు పరిశ్రమలో డైరెక్టర్ గా రేలంగి నరసింహారావుకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇతరులను బాగా నవ్వించాలంటే ముందుగా మనకు సెన్స్ ఆఫ్ హ్యూమర్ ఉండాలి కానీ ఆయన నవ్వకుండానే ఇతరులను నవ్వించడంలో దిట్ట అని శత చిత్రాల నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ అన్నారు. భీమవరం తుమ్మలపల్లి రామసత్యనారాయణ స్వగృహానికి విచ్చేసిన హాస్య చిత్రాల సినీ దర్శకులు రేలంగి నరసింహారావు ను మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులు సోమవారం సత్కరించారు. నిర్మాత తుమ్మలపల్లి మాట్లాడుతూ గురువు దాసరి నారాయణరావు వద్ద అనేక సినిమాలకు అసిస్టెంట్‌గా పని చేసిన తర్వాత రేలంగి నరసింహ రావు తెలుగు, కన్నడ భాషల్లో అనేక సినిమాలలో నవ్వులు పూయించారని, 70కి పైగా సినిమాలకు దర్శకత్వం వహించారని అన్నారు. మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్ గుప్తా, పి ఆర్వో భట్టిప్రోలు శ్రీనివాసరావు, కారుమూరి సత్యనారాయణ, జూలూరి రాజా మాట్లాడుతూ రేలంగి నరసింహారావు దర్శకత్వంలో రూపొందిన మొదటి సినిమా చందమామ అని ఈ హాస్య భరిత సినిమా జనాన్ని విపరీతంగా ఆకట్టుకుందన్నారు. నంతరం వారిని పులవర్తి రామకృష్ణ, కోలేపల్ల సుబ్బారావు, బొండా హనుమంతరావు, బొండాడ మనీష్, కనగర్ల రామకృష్ణ, గాదె నాగేశ్వరరావు, గుండు సుమూర్తి, బొండాడ సుబ్బారావు, సభ్యులు సత్కరించారు.

భవ్య పనులు పూర్తి చేయాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: భవ్య భీమవరంలో భాగంగా పట్టణ సుందరీకరణకు చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. భవ్య భీమవరం కార్యక్రమంలో భాగంగా

కాస్మోపాలిటన్ క్లబ్ సహకారంతో చేపట్టిన వంశీకృష్ణ పార్క్ అభివృద్ధి పనులను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. అభివృద్ధి పనులు ఏ విధంగా జరుగుతున్నాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంశీకృష్ణ పార్కు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పార్కు నందు వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునే గేమ్స్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంలో మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రా రెడ్డి, మున్సిపల్ డిఇ టి.త్రినాథ్ రావు, వై. శ్రీనివాస్, సిటీ ప్లానర్ లక్ష్మి, కాస్మోపాలిటన్ క్లబ్ అధ్యక్షులు పద్మరాజు, తదితరులు ఉన్నారు.

రైతులకు యూరియా అందుబాటులో ఉంది

శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్

విశాలాంధ్ర-చింతలపూడి: రైతులకు సరిపడి యూరియా అన్ని చోట్ల ఉందని, వైసిపి ప్రభుత్వం కావాలని అసత్య ప్రచారాలు చేస్తుందని రైతులు ఎవరు నమ్మొద్దని చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు.

చింతలపూడి పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో 331 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందని, మంగళవారంనాడు ఇంకా అదనంగా వస్తుందని రైతులు అసత్య ప్రచారాలు నమ్మవద్దని తెలిపారు.రైతులు అవసరం మేరకు యూరియా వాడాలని, యూరియా అందుబాటులో ఉంటుందని ఎవరూ నిల్వ ఉంచుకోకూడదని తెలిపారు. ఖరీఫ్ పంటకు ఇప్పటి వరకు 33,762 మెట్రిక్ టన్నులు కావలసి ఉండగా, 33,567 మెట్రిక్ టన్నులు ప్రభుత్వం సరఫరా చేసిందని తెలిపారు. సెప్టెంబర్ నెలలో 7,449 టన్నులు కావలసి ఉండగా, 2379 మెట్రిక్ టన్ను యూరియా సరఫరా చేసామని తెలిపారు. చింతలపూడి నియోజకవర్గంలో 33 వేల ఎకరాలలో వరి పంట వేశారని, 50,000 ఎకరాలలో పామాయిల్ ఉందని, పామాయిల్‌కు ఎక్కువ యూరియా వాడకూడదని శాస్త్రవేత్తలు చెప్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రంపల్లి సొసైటీ చైర్మన్ తాళ్లూరు చంద్రశేఖర్ రెడ్డి, సీతానగరం సొసైటీ చైర్మన్ ధర్మారావు, జంగారెడ్డిగూడెం లింగపాలెం కామవరపుకోట మండలం సొసైటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాశాఖ కార్యాలయానికి ఫర్నిచర్ వితరణ

విశాలాంధ్ర - ఆగిరిపల్లి: మండల విద్యాశాఖ కార్యాలయంలోని ఆఫీస్ టేబుళ్లకు పదివేల రూపాయలు విలువ చేసే 2 గాజు పలకలను

మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వట్టిగుడిపాడు లో పనిచేస్తున్న ఎస్టీయు ఆగిరిపల్లి మండల అదనపు ప్రధాన కార్యదర్శి వి. ఇందిర, మాగంటి నాగభూషణం దంపతులు విద్యాశాఖ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు ఎస్ హేబెలు, కె.ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఇందిర నాగభూషణం దంపతుల సేవా తత్పరత, దానగుణం వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ ఉమ్మడి కృష్ణాజిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి చౌటపల్లి సురేష్ కుమార్, మండల అధ్యక్షులు మక్కే వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి కొవ్వలి కోటమ్మ, ఆర్థిక కార్యదర్శి అంకం వెంకటేశ్వర రావు, ఈదులగూడెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తాడి ప్రసాద్ పాల్గొన్నారు.

దేశానికి ఉపరాష్ట్రపతి పదవి కీలకం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో పార్లమెంటు ఎగువ సభలో శాసనాలు చేసే అర్హత ఉన్న క్రియాశీలక పదవి అయిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తన ఓటు హక్కు వినియోగించుకున్నట్లు రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ తెలిపారు.ఢిల్లీలో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొని, కొయ్యల గూడెం మండలంలోని పొంగుటూరు సియా పెట్రోల్ బంకు వద్ద ఏర్పాటు చేసిన కూటమి నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ఎగువ సభలో శాసనాలు, చట్టాలు రూపొందించే ఉప రాష్ట్రపతి పదవి ఎంతో కీలకమని,అమేరకు ప్రధాని నరేంద్ర మోదీ

మద్దతు తెలిపిన ఎన్డీయే కూటమి అభ్యర్థి గెలుపు దేశానికి అవసరమని,ఆయన గెలుపు కూడా సునాయాశమని అన్నారు. అమెరికా విధించే సుంకాలు భారత్ ను ఏమీ చేయలేవని, భారత్,చైనా,రష్యా లు కలిపి రింగ్‌గా ఏర్పడి వ్యాపార లావాదేవీలు కొనసాగించి, భారత్ ప్రపంచంలో అతి పెద్ద 3వ దేశంగా ఎదగడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన్ను బంకు యాజమాన్యం, బిజెపి నాయకులు దుశ్శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రైతుకు వెన్నుదన్నుగా పోరుబాట

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు

విశాలాంధ్ర -నూజివీడు : ఎన్ని ఆటంకాలు ఎదురైనా సామాన్యుని గుండెలో కీ.శే. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిలిచి ఉన్నారని మాజీ శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు స్పష్టం చేశారు. నూజివీడు పట్టణంలోని ద్వారక ఎస్టేట్స్ ఆవరణలో మాజీ సీఎం జగన్ పిలుపుతో అన్నదాత పోరు కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు నేతృత్వంలో మంగళవారం వైయస్సార్సీపీ అభిమానులు, కార్యకర్తలు సిద్ధమయ్యారు. ద్వారక ఎస్టేట్స్ బయట పోలీసులు మోహరించి ర్యాలీ, సభలకు అనుమతి లేదని చెప్పారు. నూజివీడు పట్టణంలోని ద్వారక ఎస్టేట్స్ ఆవరణలోనే మేక వెంకట ప్రతాప్ అప్పారావు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ పై, వైయస్సార్సీపి పార్టీపై సామాన్య ప్రజలలో ఉన్న అభిమానాన్ని చూసి ఓర్వలేక నేటి

కూటమి పాలకులు ఎన్నో అవాంతరాలు, అడ్డంకులు సృష్టించినట్లు చెప్పారు. శాంతియుత మార్గంలో ప్రతి డివిజన్లో సబ్ కలెక్టర్లకు, ఆర్ డి వో లకు వినతి పత్రం ఇచ్చేందుకు స్వచ్ఛందంగా అభిమానులు, రైతులు, కార్యకర్తలు ముందుకు వస్తుంటే నేటి పాలకులకు మింగుడు పడలేదన్నారు. సబ్ కలెక్టర్ వద్దకు కార్యకర్తలకు అనుమతి లేదని పోలీసు శాఖ అధికారులు స్పష్టం చేయడంతో కార్యకర్తలు లేనప్పుడు తాను కూడా వెళ్లేది లేదంటూ మాజీ శాసన సభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు స్పష్టం చేశారు. తమ ప్రతినిధులుగా వైయస్సార్సీపి రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు ఈలప్రోలు వెంకటసుబ్బయ్య, మరి కొంతమంది రైతు ప్రతినిధులతో కూడిన బృందాన్ని వినతి పత్రం ఇచ్చేందుకు పంపారు.

BEFORE THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XI ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE KRISHNA: AT: GUDIVADA

M.V.O.P. No. 24/2023

Between :

1. Chabattina Janesu

2. Chabattina Vijaya

... Claim Petitioners

And

1) Marapatla Sudhakar @ Sudhakara Rao S/o Davidu, Hindu, aged 38 years, Driver, Driver of AP37TD0038, Goods Carriage- HMV Tipper Vehicle, Resident of D.No. 3-1, Ganapavaram, Eluru, Eluru District, A.P.

2) Kopparthi Kusuma Kumari

3) TATA AIG General Insurance Company Ltd, Rep. by its Branch Manager, MACT Hub, Vijayawada

.... Respondents

పై నెంబరు **M.V.O.P. No. 24/2023**లో **Respondent No.1** శ్రీ కోర్టు వారు ప్రత్యామ్నాయ ఉత్తర్వులు **(Substituted Service)** ఇచ్చినందున పై నెంబరు **M.V.O.P.** లో ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల **ది. 25-09-2025 తేదీన ఉదయం 10.30 ని.లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేదా న్యాయవాది గారి ద్వారా హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించబడును.

Adjournment Date 25-09-2025

Kambhamapti Ravi, G.J.William, Advocate, Gudivada, Cell No: 9885074158

పబ్లిక్ నోటీసు

నా క్లయింటున్నూ కృష్ణాజిల్లా, (ప్రస్తుతం ఏలూరుజిల్లా), ముసునూరు మండలం, చిల్లబోయినపల్లి గ్రామ కాపురస్థులు **పామర్తి పాపారావు గారి కుమారుడు: పామర్తి సముద్రరాజు అనే గణపతి గారు,** నాకు యిచ్చిన నంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా:-

నా క్లయింటుకు యాక్సిస్ బ్యాంక్, ఏలూరు బ్రాంచ్ నందు కరెంటు **అకౌంటు నెం. 913020016923844** కలదు. అట్టి క్రమంలో **ది.10-06-2025వ తేదీన** నా క్లయింటుకు చెందిన **283341** అను నెంబరుగల ఖాళీ చెక్కుపై సంతకం చేసి, కవరులో పెట్టుకొని ముసునూరు గ్రామమునకు వెళ్ళుచుండగా, దారి మధ్యలో సదరు చెక్కువున్న కవరు ఎక్కడో జారీ కింద పడిపోయినది. దానిపై నా క్లయింటు వచ్చిన దారిలో మరియు ఆ చుట్టు ప్రక్కల వెతికి చూసినప్పటికీ సదరు చెక్కు కనపడియుండలేదు. కావున పై తెలిపిన యాక్సిస్, కరెంటు అకౌంటుకు సంబంధించిన **బ్యాంక్ చెక్కు నెం.283341** ఎవరికైననూ దొరికిన యెడల నాకుగాని, నా క్లయింటుకు గాని అందజేయుగలరు.

పుట్టా లక్ష్మణరావు, న్యాయవాది, నూజివీడు-521201. సెల్ : 9177141516

తగ్గిన వరద..తగ్గని బురద

విశాలాంధ్ర - కుక్కునూరు : నెల రోజుల నుంచి కుక్కునూరు - దాచవరం గ్రామాల మధ్య ఉన్న గుండేటివాగు వంతెనపై గోదావరి వరద ఉధృతి కొనసాగింది. దీంతో పలు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు.నాలుగు రోజుల క్రితం వరద తగ్గి ముంపులో నుంచి వంతెన బయట పడింది. దీంతో వంతెనపై రాకపోకలు పునఃప్రారంభ మయ్యాయి. వరద

తగ్గినా బురద మాత్రం తగ్గలేదు. వంతెనపై భారీ ఎత్తున ఒండ్రు మట్టి పేరుకుపోయి బురద ఏర్పడింది. దీంతో వాహనదారులు కానాకష్టంగా ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. వాహనాలు అదుపుతప్పి పడిపోతాయేమోనని ఆందోళన చెందుతున్నారు. మరోవైపు గోదావరి వరద పారడంతో దుర్గంధం వెదజల్లుతుంది. ముంపు వీడిన అనంతరం పరిసర ప్రాంతాల్లో తేళ్లు, జెర్రిలు, పాముల సంచారం ఎక్కువగా ఉండటంతో వాగు సమీపంలో ఉన్న పొలాల్లో పనిచేయడానికి రైతులు,కూలీలు భయపడుతున్నారు.

టేకు చెట్ల బహిరంగ వేలం

విశాలాంధ్ర -నూజివీడు : నూజివీడులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు గుర్తించిన స్థలంలో విలువైన వృక్షాలకు ఈనెల 24వ తేదీ ఉదయం 10. 30 ని. ల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న ఒక ప్రకటనలో తెలిపారు. సదరు స్థలంలో 52 టేకు వృక్షాలు, 82 కొబ్బరి చెట్లు, 5 వేప చెట్లు ఉన్నాయని, ఆసక్తి గల వ్యక్తులు వేలంలో పాల్గొనవచ్చని సబ్ కలెక్టర్ తెలియజేసారు. వేలానకు సంబంధించిన వివరాలు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రదర్శించారని, కార్యాలయంలో అడిగి తెలుసుకోవచ్చన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

విశాలాంధ్ర - ఆగిరిపల్లి: ఈదులగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అంకం వెంకటేశ్వరరావు ఇటీవల ఏలూరులో జరిగిన ఉపాధ్యాయ వేడుకలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించి జాయింట్ కలెక్టర్

ధాత్రి రెడ్డి నుండి సన్మానం పొందారు ఈ సందర్భంగా ఆయనను, అదే పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న కొవ్వలి కోటమ్మలను ఈదులగూడెం గ్రామ సర్పంచ్ చిట్నేని శేషగిరిరావు ఈదులగూడెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తాడి ప్రసాద్, ఈదులగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుని చిల్లపల్లి శ్రీదేవి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పామర్తి నారాయణరావు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల హెచ్ఎం శ్రీదేవి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన సర్పంచ్ శేషగిరిరావు, హైస్కూల్ హెచ్ఎం తాడి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించి ఈదుల గూడెం గ్రామానికి ఆగిరిపల్లి మండలానికి జిల్లా స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం అభినందనీయమని అన్నారు.

ఉపాధ్యాయులను గుర్తుంచుకోవాలి

విశాలాంధ్ర - కలిదిండి: విద్యార్థిని, విద్యార్థులు ఏ రంగంలో ఉన్నా తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఎల్లప్పుడూ గుర్తుపెట్టు కోవాలని టీడీపీ మండల అధ్యక్షులు పోకల జోగిరాజు తెలిపారు. మంగళవారం మండలం లోని భాస్కరరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసిన ప్రధానోపాధ్యా

యులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు విశేష కృషి చేశారని, అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జె. దేవదాస్, జి. ఓబుల్ రెడ్డి, ఎం. వి ఎస్ సుబ్బరాజు, ఎన్. శ్రీహరి, పాండు మరియు పాఠశాల హెచ్ఎం ఎం. సుశీల జ్యోతి, పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఆరుగురు ఉపాధ్యాయులను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపిక అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ వల్లభనేని శ్రీనివాస చౌదరి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం. సుబ్బరాజు, బండి. తులసీ రావు, ఏడుకొండలు, గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు ఎస్టీయూ సత్కారం

విశాలాంధ్ర-దేవరపల్లి: ఉన్నతమైన పవిత్రమైన వృత్తి ఏదైతే ఉందో అది ఉపాధ్యాయ వృత్తి అని దేవరపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ తెలిపారు. మండలం ఎస్టీయూ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన శ్రీనివాసరావు, నాగరాజు, గంగరాజు మాస్టారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎస్టీయూ మండల అధ్యక్షులు కాటంబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎస్టీయూ దేవరపల్లి మండల ప్రధాన కార్యదర్శి సిరిశెట్టి ఈశ్వరరావు, ఆర్థిక కార్యదర్శి ఎస్ కే భాష, జిల్లా కౌన్సిలర్ కిరణ్ కుమార్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ షాప్ ప్రారంభం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామ పంచా యతీ శివారు అయిన అచ్చయ్య పాలెంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ రేషన్ షాప్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గన్నమని హరికృష్ణ దేవరపల్లి సొసైటీ చైర్‌పర్సన్ ఉప్పులూరి రామారావు, కాట్లు భీమరాజు నందిగం శ్రీధర్, పిన్నమనేని నవీన్, సివిల్ సప్లై అధికారి సత్యనారాయణ, వీఆర్వో పండు, రేషన్ డీలరు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-దేవరపల్లి: క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆరోగ్యానికి ఎంతో దోహద పడతాయని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా టెన్నికాయిట్ జిల్లా అధ్యక్షుడు గన్నమని హరికృష్ణ పేర్కొన్నారు. దేవరపల్లి మండలం రామన్నపాలెం జిల్లా పరి షత్ హైస్కూల్లో మంగళవారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సీనియర్ టెన్నికాయిట్ జట్టు ఎంపిక కార్యక్రమంలో ఆయన పాల్గొని, టెన్నికాయెట్టు క్రీడ పోటీలను ఆయన ప్రారంభించారు. రామన్నపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పేరం రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఈ పోటీలలో 60 మంది పాల్గొన్నారని సీని యర్స్ జట్లను ఎంపిక చేస్తామని తెలిపారు. పురుషుల నుండి నలుగురిని స్త్రీల నుండి నలుగురిని జిల్లా జట్టుకు ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు. ఈనెల 13,14 తేదీలలో మండపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండి ఈ జట్టు ప్రాతినిథ్యం వహిస్తారని తెలిపారు. క్రీడా అధ్యక్ష కార్యదర్శులు గద్దె చంద్ర శేఖర్ వెంకటేశ్వరరావు రామన్నపాలెం హైస్కూల్ పీఈటీ తలారి సరస్వతి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్, తెలుగు దేశం నాయకులు పరిమి శ్రీ రామకృష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ మంత్రి వెంక టేష్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుండి వివిధ పాఠశాలల పీఈటీలు 26 మంది పాల్గొన్నారు.

గర్భిణీలు, బాలింతలకు పోషకాహార పంపిణీ



విశాలాంధ్ర-కడియం : గర్భి ణీలు, బాలింతలు పోషకాహారం మందులు సక్రమ ంగా తీసుకోవడం వలన బిడ్డ ఎదుగుదల ఆరోగ్యంగా ఉంటుందని, కాన్పు సమయంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవని ధవళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్వీవీ సత్య నారాయణ అన్నారు. రామకృష్ణ మిషన్ రాజమహేంద్ర వరం వారి ఆధ్వర్యంలో, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో, మాతా శిశు సంరక్షణ పథకంలో భాగంగా, 220 మంది గర్భిణీ స్త్రీలకు, బాలింత లకు రెండు వేల రూపాయలు విలువ గల పోషకాహారం, మందుల కిట్స్ ను ధవళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఆర్వీవీ సత్యనారాయణ సమక్షంలో అందించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన రామకృష్ణ మిషన్ బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు డాక్టర్ రోహిత, డా మణికంఠ, డాక్టర్ వేణుమాధవి మరియు రామకృష్ణ మిషన్ కార్యదర్శి పరిజ్ఞేయనందజీ మహరాజ్, ఇంచార్జి లోకమయనందజీ మహరాజ్, కెవి ప్రసాద్, ఫణి కుమార్, భగీరథరాజు, సాయికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గౌరీపట్నం సొసైటీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-దేవరపల్లి: జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి దేవరపల్లి మండలం గౌరీపట్నంలో సొసైటీని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులు ఆర్ఎస్కే సిబ్బందితో మాట్లాడి యూరియా సక్రమంగా అందుతు ందా లేదా ఏ పంటకు ఎంత మోతాదులో వేస్తున్నారని వివరాలు సేకరించారు. పంటకు ఎంత ఎన్ని టన్నుల యూరియా అవసరం ఇప్పటివరకు ఎన్నిటన్నుల యూరియా ఇక్కడికి వచ్చిందని ఆరా తీశారు. మండల వ్యవసాయ అధికారి వివరాలు అన్నింటిని కలెక్టర్‌కి వివరించారు. అదేవిధంగా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్‌కి రైతులు ఫోన్‌చేసి ఫిర్యాదుచేయవచ్చని, యూరియా సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశిం చారు. జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్ మాధవ రావు జిల్లా కోపరేటివ్ అధికారి ముల్లపూడి వెంకట రమణ కోపరేటివ్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మల్లికార్జున రావు పీఏసీఎస్ చైర్మన్ ఆంద్రు అనిల్ దేవరపల్లి సొసైటీ అధ్యక్షులు ఉప్పులూరి రాంబాబు కార్యదర్శి పాలరాజు మండల వ్యవసాయ అధికారి కె కమల్ రాజు ఎంపీడీవో వై రాజారావురైతులు అధికారులు పాల్గొన్నారు. గత పదిసంవత్సరాల రసాయన ఎరువులు పురుగు మందులు యూరియా వాడకుండా సేంద్రియ ఎరువులతో వ్యవ సాయం చేసిన గౌరీపట్నంకు చెందిన రైతు కోటారు నాగేశ్వరావును, కలెక్టర్ ప్రశాంతి, అధికారులు ఘనంగా సత్కరించారు.

యువత భవిష్యత్ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాజమండ్రి సిటీ : యువత బంగారు భవిష్యత్తు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజ మండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఎల్‌టి పారా మెడికల్ కోర్సు పూర్తి చేసిన సుమారు 40 మంది విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద మంగళవారం ఆయన సర్టిఫికెట్లను అందచేసి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం అందరి సంక్షేమం, అభివృద్ధి కోసం నిత్యం ఆలోచనలు చేస్తోంద న్నారు. 2024 జూన్ 1వ తేదీ నుంచి 2025 మే 31వ తేదీ వరకూ అప్రంటీస్ చేసిన ఈ 40 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ల విషయంలో సమస్య తలెత్తడంతో ఆ విషయం తన దృష్టికి రావడం ఆ సమస్యను పరిష్కరించారన్నారు. అప్రంటీస్ పూర్తి చేసిన ఇలాంటి విద్యార్థులంతా సమాజానికి ఉపయోగ పడేలా సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ హామీ అమలు చేయాలి

విశాలాంధ్ర-కడియం : గత ఆగస్టు నెల ఏడో తేదీన ప్రభుత్వం ప్రకటించిన చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ హామీ ఇంకా అమలు కావడం లేదంటూ మంగళవారం కడియం మండలం చేనేత కార్మికులు ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఎంపీపీ, విద్యుత్ శాఖ అధికారులను వివరణ అడగ్గా ప్రభుత్వం నుండి ఇంకా జీవో విడుదల కాలేదని, జీవో విడుదల చేసిన వెంటనే ఉచిత విద్యుత్ హామీ అమలు చేస్తామని వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో మురమండ గ్రామానికి చెందిన కర్రా వీరభద్రరావు, యర్రా వీరభద్రుడు, గుత్తి నందికేశ్వరరావు, బత్తుల గణేష్, వీరవరం గ్రామానికి చెందిన దంతంశెట్టి శ్రీను, గోరు నాగేశ్వరరావు, అల్లక సత్యనారాయణ పొట్టిలంక గ్రామానికి చెందిన తమ్మ నాగేంద్ర, దుళ్ల గ్రామానికి చెందిన గుత్తి సత్యనారాయణ, వీరనాగు, బనిశెట్టి మోహన్ రావు తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా దసరా వేడుకలు

విశాలాంధ్ర - నిడదవోలు : శ్రీ కోటసత్తెమ్మను దర్శించు కునేందుకు దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తి ఏర్పాట్లతో దసరా వేడు కలు ఘనంగా నిర్వహి ం చాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో వేం చేసి ఉన్న శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి ఆలయంలోఈనెల 22 నుంచి ప్రారంభం కానున్న దసరా వేడుకలకు సంబంధించి గోడపత్రికను మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ దసరా వేడు కల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శ్రీ కోటసత్తెమ్మ ను దర్శించు కునే భక్తులకు సౌకర్యవంతమైన ఏర్పాట్లు సక్రమంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వి.హరి సూర్య ప్రకాష్, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త దేవులపల్లి రవిశంకర్, ఆలయ ప్రధాన అర్చకులు అప్పారావు శర్మ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

పోలీసులపై దాడి ఘటనకు బాధ్యులెవరు..!

మాజీ ఎంపీ భరత్‌రామ్

విశాలాంధ్ర-రాజమండ్రి సిటీ : రాజమండ్రిలో రక్షక భటులకే రక్షణ కరవై ందని, ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని మాజీ ఎంపీ, వైస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ప్రశ్నించారు. ఆదివారం అర్ధరాత్రి ఆకతాయిలు పోలీసులపై దాడికి దిగిన ఘటన పై ఆయన స్పందిస్తూ, నగర నడిబొడ్డున కోటిపల్లి బస్టాండ్ నుంచి మెయిన్ రోడ్డు వరకు తప్పతాగి యువకులు సృష్టించిన బీభత్సానికి బాధ్యులు ఎవరని, బ్లేడ్ బ్యాచ్‌లను అరికడతా మని చెప్పే ఈవీఎం ఎమ్మెల్యే ఈ ఘటనకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక స్థానికంగానే ఎమ్మెల్యేల తాలూకా వాళ్ళు యథేచ్ఛగా భూ సెటిల్‌మెంట్లు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. భూ సెటిల్‌మెంట్‌ల గురించి అధికార పార్టీకి వంతపాడే చానల్స్ లోనే కథ నాలు వస్తున్నాయని, నేడు యువత పిచ్చి పిచ్చిగా వ్యవహరించే దుస్థితి నెల కొందన్నారు. రాజకీయ అండదండలేకుండా పోలీసులపై దాడికి దిగే సాహసం ఎవరు చేస్తారన్నారు. ఇలాంటి వాళ్ళను గుర్తించి, రౌడీషీట్లు ఎందుకు తెరవడం లేదని, నగర బహిష్కరణ ఎందుకు చేయడం లేదని, ఎవరి ఒత్తిళ్లు పనిచేస్తున్నాయని భరత్ ప్రశ్నించారు. ఘోరాలకు కారణం నేటి పాలకులే అనటంలో సందేహం లేదన్నారు.

గ్రామాల్లో యురియా ఔట్ రీచ్ కార్యక్రమాలు

విశాలాంధ్ర-సీతానగరం: మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ మండల అధికారిని గౌరీ దేవి ఆధ్వర్యంలో యురియా ఔట్ రీచ్ కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా రఘుదేవపురం, రాపాక, సీతానగరం, లంకూరు గ్రామాల్లో వ్యవ సాయ శాఖ మండల అధికారిని గౌరీ దేవి, తహశీల్దార్ శ్రీనివాస్ రైతులకు, మహిళలకు యురియా అధిక వాడకం వల్ల కలిగే అనర్థాలు పై అవగాహన సభను నిర్వహించారు. గౌరీ దేవి మాట్లాడుతూ మండల మహిళా సమైక్య నందు మండల, గ్రామస్థాయిలో యురియా ఎక్కు వగా వాడటం వలన కలిగే అనర్థాలు వివరించారు. అలాగే నానో యురియా వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు పై మహిళా సంఘాలకి అవగాహన కల్పించారన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ యురియాను అవసరం అయినా మేరకు మాత్రమే వ్యవసాయం కోసం వాడాలని ఇతర అవసరాలకు అనగా చేపల చెరువులకు, ప్లే వుడ్ ఇండస్ట్రీలో వాడకూడదు అని తెలిపారు. రైతులు, మహిళలు, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూరియా బదులు నానో యూరియా వాడాలి

విశాలాంధ్ర-కడియం : ప్రస్తుతం రైతులు ఉపయోగిస్తున్న యూరియాకి బదు లుగా నానో యూరియా వాడడం ఉత్తమమని కడియం మండలం వ్యవసాయ అధికారి కె సూర్యరమేష్ అన్నారు. కడియం మండలం, వెలుగు భవనం ప్రాంగణంలో డ్వాక్రా యానిమేటర్, వివో ఎస్ లకు సోమవారం కడియం మండలం ఏవో కె సూర్య రమేష్, ఏపిఎం నాగలక్ష్మి ల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య రమేష్ మాట్లాడుతూ యూరియా అధికంగా వాడడం వల్ల భూసారం దెబ్బతినడం, వాతావరణ కాలుష్యం, పురుగు తెగుళ్ల వ్యాప్తి, అధిక పెట్టుబడి వంటి నష్టాలను తెలియ జేస్తూ, ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని సూచించారు. రైతు లకు అవగాహన కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కడియం మండలంలోని ఏపీ డి డోమ శ్రీలక్ష్మి, వివిధ గ్రామాలలోని డ్వాక్రా యాని మేటర్స్, వివో ఎస్ డ్వాక్రాల సంఘ సభ్యులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-రావులపాలెం : రావులపాలెం మండలం ఈతకోటలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో కొడ మంచిలి శేఖర్, కొల్లి సత్యవతి గృహాలు పూర్తిగా దగ్ధమ య్యాయి. ఈ అంశాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం సంఘటనా స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. తహసీల్దార్‌తో మాట్లాడి ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయం త్వరితగతిన అందించాలని ఆదేశించారు. స్వచ్ఛంద సేవా సంస్థలు సైతం బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

సమృద్ధిగా యూరియా నిల్వలు

విశాలాంధ్ర - కొత్తపేట : రాష్ట్రంలో, జిల్లాల్లో, కొత్తపేట నియోజకవర్గంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు. మంగళవారం వానపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. సొసైటీలో యూరియా నిల్వలు గురించి ఆరా తీశారు. నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలుసుకోవడంతో పాటుగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో 4500 బస్తాల యూరియా సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. మొత్తం నియోజకవర్గంలో 180 టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఇప్పటికే ఆలమూరు మండలంలో వరి పంటకు ఎరువుల వినియోగం పూరైందని తెలిపారు. వైసీపీ నాయకులుఏమి చేయాలో తెలియక అసత్య ప్రచారాలతో యూరియా అంశాన్ని తెరపైకి తెచ్చారని వ్యాఖ్యానించారు. యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్న గత సంవత్సరం ఈ సమయానికి ఎన్ని బస్తాల యూరియా రైతులకు అందిందో అంతకుమించి ఈ సంవత్సరం సరఫరా జరిగిందని అయినా వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. అందుకె క్షేత్రస్థాయిలో పర్యటించి నిజా నిజాలను ప్రజలకు తెలియజేయాలని వానపల్లి సొసైటీని సందర్శించడం జరిగిందన్నారు. రూ.265కు యూరియా బస్తా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ ఇబ్బందులను తొలగిస్తుందని తెలిపారు. వైసీపీ నాయకులు జగన్‌మోహన్ రెడ్డి అవగాహన లేకుండా యూరియా అంశంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని రైతులెవ్వరు ఈ దుష్ప్రచారాలను నమ్మవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లి భీమరావు, గనిశెట్టి వీరేష్, పోలాబత్తుల సుబ్రహ్మణ్యం, మద్దింశెట్టి ఆదినారాయణ, అప్పారి శ్రీను, మెడిది వెంకటే శ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పోతుల వెంకన్న చౌదరి నియామకం



విశాలాంధ్ర - గండేపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల వెంకన్న చౌదరి (మోహనరావు) నియమించబడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పదకొండు మంది బోర్డు డైరెక్టర్‌లుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. కాకినాడ జిల్లా నుండి మోహన్ రావుకు అవ కాశం రావడం పై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఆయన స్వగ్రామం గండేపల్లి మండలం సింగరంపాలెంలో సోమవారం రాత్రి పార్టీ శ్రేణులు సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో డైరెక్టర్‌గా నియమించినందుకు కృషిచేసిన స్థానిక శాసన సభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూకి, జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో కమ్మ కులంలో కూడా అనేకమంది పేదవారు ఉన్నారని వారి సంక్షేమానికి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన నియోజకవర్గ నాయకులకు, గండేపల్లి మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

తండ్రిని చంపిన కేసులో నిందితుడికి రిమాండ్

విశాలాంధ్ర - కరప : కరప మండలం ఉప్పలంక శివారు మొండి గ్రామం నివాసం ఉంటున్న కలాడి సూర్యచంద్రరావును తన కొడుకు కలాడి చంద్రశేఖర్ గొడ్డలితో నరికి చంపిన కేసులో కరప పోలీసులు విచారణ చేసి మంగళవారం కోర్టుకు హాజరు పరచగా కలాడి చంద్రశేఖర్‌కు 14 రోజులు రిమాండ్ విధించిందని కేసు దర్యాప్తు అధికారి సీఐ చైతన్య కృష్ణ తెలిపారు. ఎస్సై తోట సునీత ముద్దాయిని కాకినాడ సబ్ జైలుకు తరలించడం జరిగిందన్నారు.

ఆదిత్య పోలీవేద-2025 టెక్ ఫెస్ట్ పోస్టర్ విడుదల

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం, సూరంపాలెంలో గల ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల ఇంజనీర్స్ డే సందర్భంగా ఈ నెల 15, 16 తారీఖులలో "పోలీ వేద-2025" పేరిట టెక్ ఫెస్ట్ నిర్వహించడం జరుగు తుందని ఆదిత్య కళాశాల వైస్ చైర్మన్ డా ఎన్ సతీష్‌రెడ్డి తెలియజేసారు. ఈ సందర్భంగా డా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ టెక్‌ఫెస్ట్‌కు సంబంధి ంచిన క్యాంపైనింగ్ పోస్టర్ ను రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ జివి రామచంద్రరావు విడుదలచేసారని తెలియజేస్తూ "వేద"కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్ విడుదల చేసిన జివి రామచంద్రరావు మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడానికి ఆదిత్య చేస్తున్న కృషిని కొనియాడారు. పోస్టర్ రూపొందించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం మొత్తం మీద వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ తమ టెక్నికల్ ప్రాజెక్ట్‌తో పోటీ పడతారని గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం కూడా అందజేయడం జరుగుతుందని తెలియజేసారు. ఈ సమావేశంలో డీన్ ఏవి మాధవరావు, అసోసియేట్ డీన్ పొన్నాడ శ్రీనివాస్, వివిధ విభాగాలకు చెందిన విభాగాధిపతులు పాల్గొన్నారు.

సామర్లకోట పురపాలక సంఘం

ఇంజనీరింగ్ విభాగము

ఆర్.ఓ.సి.నెం.33/2025-ఇ1, తేది : 9-9-2025

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

సామర్లకోట పురపాలక సంఘం బి.పి.ఎస్.2019 & ఎల్.ఆర్.ఎస్.-2020 నిధులతో **ఇ.సి.వి. 2.46 లక్షలతో 1 పనిని**, 15వ ఆర్థిక సంఘం (2020-21) 2వ విడత నిధులతో **ఇ.సి.వి. 12.61 లక్షలతో 1 పనిని**, మరియు జనరల్ నిధులతో **ఇ.సి.వి. 20.00 లక్షలతో 3 పనులను** చేయుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిన ఆన్‌లైన్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

1	షెడ్యూల్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది	ది.10-09-2025 ఉదయం గం.10.30ల నుండి
2	టెండర్లు స్వీకరించుటకు ముగింపు తేది	ది. 18-09-2025 ఉదయం గం.10.30ల వరకు (1 పనికి) ది. 26-09-2025 ఉదయం గం.10.30ల వరకు (4 పనులకు)

తదుపరి వివరాల కొరకు **www.tender.apeprocurment.gov.in** నందు 'e' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ వెబ్‌సైట్ నందు పొందవచ్చును.

కమిషనరు, సామర్లకోట పురపాలక సంఘం

చెత్త సేకరణ చిత్తశుద్ధితో చేయాలి

విశాలాంధ్ర -కరప : కరప మండలం అరట్లకట్ట గ్రామంలో తడి పొడి చెత్త సేకరణలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని డిప్యూటీ ఎంపీడీవో సలాది శ్రీనివాసరావు తెలిపారు. బీసీ ఏరియాలో తడి పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి సంపత్ కేంద్రాలకు తరలించాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాలు వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అన్ని ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంజీ తదితరులు పాల్గొన్నారు.

చేపలచెరువులు, భూముల కౌలు హక్కు బహిరంగ వేలం ప్రకటన

డా.బి.ఆర్ .అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, కొమరగిరిపట్నంలో ఉన్న శ్రీలక్ష్మణేశ్వర స్వామి దేవస్థానం, గోడి గ్రామంలో ఉన్న శ్రీరాజలింగేశ్వరస్వామి దేవస్థానంలకు సంబంధించి ఈ తెలిపిన భూములు,చేపలచెరువులను. 2025 - 2026 నుండి 2027 -2028 సం॥లకు అనగా మూడు సంత్సరాల కాలపరిమితి గాను ఈ క్రింది పట్టికలలో తెలిపిన విధంగా తేదీలలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో భహిరంగవేలం నిర్వహించబడును.

ది. 19-09-2025 తేదీ శుక్రవారం ఉదయం 10:30 గం॥లకు రెల్లుగడ్డ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానము వద్ద గోడి శ్రీ రాజలింగేశ్వర స్వామి వారి దేవస్థానంనకు చెందిన భూములు వేలం పాట పెట్టబడును

రెల్లుగడ్డ	118	7.56	చేపల చేరువు	రూ.100000/-	రూ.2000000/-
	మొత్తం	7.56			

19-09-2025 తేదీ శుక్రవారం వారం మధ్యాహ్నం 3.00 గం॥లకు దేవస్థానము వద్ద ఈక్రింది ఉదహరించిన భూములు వేలం పాటలు పెట్టబడును

భూమి వున్న గ్రామం	రి.స.నెం.	భూమి విస్తీర్ణం	పల్లం /మెరక	పాట ధరావత్తు	సాల్వేన్సీ సర్టిఫికెట్
గోడి	115/8	3.20	లంక భూమి	రూ.3000/-	రూ.100000/-
గోడి	128/15 128/19	0.72 1.15 1.87	పల్లం	రూ.2000/-	రూ.100000/-
గోడి	181/6	1.42	పల్లం	రూ.5000/-	రూ.100000/-
మొగళ్ళమూరు	50/1	2.67	పల్లం	రూ.10000/-	రూ.100000/-
మొగళ్ళమూరు	3/3	2.16	లంక భూమి	రూ.2000/-	రూ.100000/-
	మొత్తం	11.32			

ది.19-09-2025 తేదీ శుక్రవారం ఉదయం 11:30 గం॥లకు తూర్పు లంక, గ్రామపంచాయితీ వద్ద శ్రీ లక్ష్మణేశ్వర స్వామి వారి దేవస్థానంనకు చెందిన ఈ క్రింది భూములు వేలంపాట పెట్టబడును

భూమి వున్న గ్రామం	రి.స.నెం.	భూమి విస్తీర్ణం	పల్లం /మెరక	పాట ధరావత్తు	సాల్వేన్సీ సర్టిఫికెట్
తూర్పు లంక	132/2	1.82	చేపల చేరువు	రూ.5000/-	200000/-
తూర్పు లంక	132/2	0.61	చేపల చేరువు	రూ.2000/-	100000/-

ఈ దిగువ ఉదహరించిన కొబ్బరిచెట్లు యొక్క ఫలసాయం సదరు శ్రీ లక్ష్మణేశ్వరస్వామి దేవస్థానము వద్ద తేదీ: 19-09-2025 శుక్రవారం మధ్యాహ్నం 12:30 గం॥లకు వేలం పాట పెట్టబడును

తుమ్మలపల్లి పుంత గట్టున కొబ్బరిచెట్లు	మెరక	రూ.1000/-	రూ.100000/-

G.వెంకటేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి

మహారాజశ్రీ అనకాపల్లి 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.

I.A 376/2022 IN OS 60/2021

బిట్వీన్

కోడూరు అప్పలకొండ...... పిటిషనర్/ ప్లైంటిఫ్.

అండ్

యడ్ల శ్రీనివాసరావు వగైరాలు....

రెస్పాండంట్స్/డిఫెండెంట్స్

6,7,8 రెస్పాండంట్లు కు I.A నోటీసు

6)వీర్ని వరలక్ష్మి భర్త లేటు శ్రీనివాస్, హిందూ, వయసు 32 సంవత్సరములు, C/O శ్యామల రెసిడెంట్ D.No 403,దివాస్ వీధి, వెంకటేశ్వర గుడి దగ్గర, తుని, తూర్పుగోదావరి జిల్లా.
7)వీర్ని సశాంక్ లేటు శ్రీనివాస్. హిందూ, వయసు 12 సంవత్సరములు- డిటో-
8) వీర్ని స్వాతి తండ్రి లేటు శ్రీనివాస్, హిందూ, వయసు 9 సంవత్సరములు - డిటో-.

పై నెంబర్ పిటిషన్ను 3వ ప్రతివాది అయిన వీర్ని శ్రీనివాస్ గారికి వారసులను చేర్పించుటలో జరిగిన ఆలస్యమును condone చేయిపించమని కోరుచూ పై పిటిషన్ దాఖలు చేసి ఉంటిరి. సదరు పిటిషన్ యందు పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **17-9-2025** వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం **10:30** నిమిషములకు మీరు స్వయంగా గాని లేక మీ తరుపున లాయర్ గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించబడును.

M.జయరాం
పిటిషనర్ తరపు అడ్వకేట్
అనకాపల్లి

మహారాజశ్రీ అనకాపల్లి 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A 377/2022 IN OS 60/2021

బిట్వీన్

కోడూరు అప్పలకొండ ..... పిటిషనర్/ ప్లైంటిఫ్.

అండ్

యడ్ల శ్రీనివాసరావు వగైరాలు.... రెస్పాండంట్స్/ డిఫెండెంట్స్

6,7,8 రెస్పాండంట్లు కు I.A నోటీసు

6)వీర్ని వరలక్ష్మి భర్త లేటు శ్రీనివాస్, హిందూ, వయసు 32 సంవత్సరములు, C/O శ్యామల రెసిడెంట్, D.No 403,దివాస్ వీధి, వెంకటేశ్వర గుడి దగ్గర, తుని, తూర్పుగోదావరి జిల్లా.
7)వీర్ని సశాంక్ లేటు శ్రీనివాస్. హిందూ, వయసు 12 సంవత్సరములు- డిటో-
8) వీర్ని స్వాతి తండ్రి లేటు శ్రీనివాస్, హిందూ, వయసు 9 సంవత్సరములు - డిటో-.

పై నెంబర్ పిటిషన్ను 3 వ ప్రతివాది అయిన వీర్ని శ్రీనివాస్ గారికి వారసులుగా చేర్పించుటలో జరిగిన అలస్యమును condone చేయిపించమని దాఖలు చేసి ఉంటిరి. సదరు పిటిషన్ యందు పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **17-9-2025** వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం **10:30** నిమిషములకు మీరు స్వయంగా గాని లేక మీ తరుపున లాయర్ గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించబడును.

M.జయరాం
పిటిషనర్ తరపు అడ్వకేట్
అనకాపల్లి

మహారాజశ్రీ అనకాపల్లి 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A 378/2022 IN OS 60/2021

బిట్వీన్

కోడూరు అప్పలకొండ పిటిషనర్/ ప్లైంటిఫ్.

అండ్

యడ్ల శ్రీనివాసరావు వగైరాలు....

రెస్పాండంట్స్/డిఫెండెంట్స్

6,7,8 రెస్పాండంట్లు కు I.A నోటీసు

6) వీర్ని వరలక్ష్మి భర్త లేటు శ్రీనివాస్, హిందూ, వయసు 32 సంవత్సరములు, C/O శ్యామల రెసిడెంట్, D.No 403,దివాస్ వీధి, వెంకటేశ్వర గుడి దగ్గర, తుని, తూర్పుగోదావరి జిల్లా.
7) వీర్ని సశాంక్ లేటు శ్రీనివాస్. హిందూ, వయసు 12 సంవత్సరములు- డిటో-
8) వీర్ని స్వాతి తండ్రి లేటు శ్రీనివాస్, హిందూ, వయసు 9 సంవత్సరములు - డిటో-.

పై నెంబర్ పిటిషన్ను 3 వ ప్రతివాది అయిన వీర్ని శ్రీనివాస్ గారికి వారసులుగా మీ ముగ్గురిని పై నెంబరు దావాలో చేర్పించమని కోరుచూ పై పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటిషన్ యందు పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **17-9-2025** వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం **10:30** నిమిషములకు మీరు స్వయంగా గాని లేక మీ తరుపున లాయర్ గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలసు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించబడును.

M.జయరాం
పిటిషనర్ తరపు అడ్వకేట్
అనకాపల్లి

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర - గండేపల్లి : మల్లేపల్లి గ్రామానికి చెందిన యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మల్లేపల్లి గ్రామానికి చెందిన మదపాటి సూరిబాబు (35) రోజువారి పని నిమిత్తం పనికి వెళ్లి తాళ్లూరుకి బొర్రం పాలెంకి మధ్య రోడ్డు పక్కన నిలబడి ఉండగా ప్రైవేటు ట్రావెల్ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

యూరియాపై దుష్ప్రచారం తగదు

విశాలాంధ్ర - మామిడికుదురు : రైతులకు యూరియా అందు బాటులో లేదని వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తుందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాజోలు నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు ఈలి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మామిడికుదురులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి అవసరమైన యూరి యాను సరఫరా చేయాలని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరడంతో వారు వెంటనే స్పందించి యూరి యాను సరఫరా చేశారని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లోనూ, రైతు సేవా కేంద్రాల్లోనూ, గ్రామ సచివాలయాలలో, ప్రైవేట్ మార్కెట్‌లో యూరియా అందుబాటులో ఉందన్నారు. ఇప్పటివరకు 80,500 మెట్రిక్ టన్నులు యూరియా వివిధ జిల్లాలకు సరఫరా చేశారని, మరో 25,000 టన్నులు రాష్ట్రానికి రానున్నదని, రైతులెవరూ ఆందోళన చెందటం లేదని వైసిపి పార్టీ లేనిపోని రాద్ధాంతం చేయడం తగదన్నారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి ఇచ్చినమాట నిలబెట్టుకుందని గత వైసీపీ ప్రభుత్వంలో బకాయిపెట్టిన ధాన్యం డబ్బులు 1600 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించిందని చేస్తున్న అన్నదాత పోరుబాట కార్యక్రమానికి రైతుల మద్దతు లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంచి విశ్వనాథం, నామన రాధా కృష్ణ మనోహర్, వర్ధినేని వెంకటరామయ్య, అప్పారి వెంకటేశ్వర రావు, సాపే ఏకాదశి, పెచ్చెట్టి విజయ భాస్కరరావు, యర్రంశెట్టి తాతబుజ్జి తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు అరికట్టాలి

దళిత హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు దేవ రాజేంద్ర ప్రసాద్

విశాలాంధ్ర-అమలాపురం : దళితులపై దాడులను అరికట్టాలి. దళితహక్కుల పోరాటసమితి జిల్లా గౌరవాధ్య క్షుడు దేవ రాజేంద్రప్రసాద్. ఇటీవల కాలంలో రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని, కులం పేరుతో దూషిస్తూ దాడులకు తెగబడుతున్నారని తక్షణమే ప్రభుత్వం దోషులను అరెస్టచేసి ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నాన్ బెయిల్ బుల్ సెక్షన్స్‌తో శిక్షించాలని, కైకలూరు, ఉండి నియోజక వర్గం సిసిలి గ్రామంలో దళితులపై కులం పేరుతో దూషిస్తూ విచక్షణా రహితంగా దాడులు చేశారని, దళితులపై దాడులను వెంటనే అరికట్టాలని లేనిపక్షంలో ఇన్నూరా దళితసంఘాలను కలుపుకుని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఒక ప్రకటనలో రాజేంద్రప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మొసలి కన్నీరు గీత

విశాలాంధ్ర - పిఠాపురం : గత ఐదు సంవత్సరాలలో ఎంపీగా పని చేసిన సమయంలో పిఠాపురం నియోజకవర్గ ప్రజలను రైతులను పట్టించు కోకుండా ఉండి నేడు రైతుల కోసం వంగా గీతా విశ్వనాథ్ మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మండిపడ్డారు. కాకినాడ జిల్లా పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వర్మ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వర్మ పాత్రికేయులతో మాట్లాడుతూ యూరియా కొరత ఎక్కడా లేదని వైసీపీ నాయకులకు యూరియా కావాల్సి వస్తే ఎంత కావలిస్తే అంత పంపిస్తామని వంగా గీత విశ్వనాథ్ పై మండిపడ్డారు.

రోగులకు పళ్లు, పాలు పంపిణీ

విశాలాంధ్ర-ఏలేశ్వరం : ప్రత్తి పాడు నియోజకవర్గ జనసేన నాయకులు వరు పుల తమ్మయ్య బాబు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు అభిమానుల మధ్య తమ్మయ్యబాబు జన్మదిన వేడుకలు కోలాహలంగా జరిగాయి. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండలం జనసేన అధ్యక్షులు జే అన్న వరం ఉపసర్పంచ్ కాలారీ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ నాయకుడు వరుపుల తమ్మయ్య బాబు తమకు సేవా గుణం నేర్పించారని ఆయన స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నామ న్నారు. పుట్టినరోజు వేడుకలకు కొవ్వొత్తులర్పి కేకులు కత్తిరించే సాంప్రదా యానికి స్వస్తి పలికి పలువురుకి సేవ చేసే కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలారి సుబ్బారావు, తూర్పు లక్ష్మీపురం గ్రామ జనసేన అధ్యక్షులు వీరంరెడ్డి దొరబాబు, మర్రివీడు జనసేన గ్రామ అధ్యక్షులు భవాని శంకర్, పంతం చక్రవర్తి, కట్టా పండు, కోలా వీరబాబు, కునపురెడ్డి దుర్గ బాబు, నడి కట్ల వెంకన్న, పసలసూరి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

ముద్రగడతో మాజీ ఎమ్మెల్యే వర్మ భేటీ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మాజీమంత్రి ముద్రగడ పద్మ నాభం పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీ ఎస్ వర్మ కలవ డంతో వీరి ఇద్దరు కలయిక జరుగు తున్న తాజా రాజ కీయ పరిణామాల్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభం నివాసానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే వర్మకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు సాదరంగా స్వాగతం పలికారు. పిఠాపురం నియోజకవర్గ టిడిపి నేతలను మాజీ ఎమ్మెల్యే వర్మ ముద్రగడ పద్మనాభంకు పరిచయం చేశారు. ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబును మాజీ ఎమ్మెల్యే వర్మ కలవడంతో రాజకీయా వర్గాల్లో ఆసక్తి చర్చ జరిగింది. ఇటీవల కాలంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల్లో ముద్రగడ, వర్మ కలియక భవిష్యత్‌లో ఏమి జరుగుతుందో వేచి చూడాల్సిందే.

జీవనభృతి కల్పించాలని ఆటో కార్మికుల నిరసన

విశాలాంధ్ర-తాళ్ల పూడి : ఒకప్పుడు ఆటోలు ప్రవేశ పెట్టి ఎన్నో కుటుంబాలకు అన్నం పెట్టిననేటి ముఖ్య మంత్రి చంద్ర బాబే స్త్రీ పథకం ఫ్రీ బస్ పెట్టి తమ నోటి దగ్గర కూడు లాగే సుకుంటూ వేలాది ఆటో కార్మిక కుటుంబాలను రోడ్డు పాలు చేస్తున్నారని, స్త్రీ శక్తి పథకం పేరుతో మహి ళలకు ఫ్రీ బస్ పెట్టి తమ నోట్లో చంద్రబాబు ప్రభుత్వం మట్టి కొట్టిందని, జీవనోపాధి లేకుండా చేశారని, కనీసం గత ప్రభుత్వం లాగా జీవనభృతి అయిన ఏర్పాటు చేయండి, లేదంటే తమకు చావే దిక్కని, ఆదాయం ఎలాగూ లేదు కనీసం తమ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ, తాళ్లపూడి మండలం లోని మూడు ఆటో యూనియన్లకు చెందిన ఆటో డ్రైవర్లు ప్రభుత్వానికి తమ గోడు వెళ్లబోసు కుంటు, నిరసన వ్యక్త పరిచారు. ఈ మేరకు 270 మందికి పైగా ఆటో డ్రైవర్లు పైడిమెట్ట మూడు కుడళ్ళ జంక్షన్‌లో వంట వార్పు పెట్టుకున్నారు. నవ చైతన్య ఆటో యూనియన్ అధ్యక్షులు హనుమంతు, న్యూ యువశక్తి ఆటో యూనియన్ అధ్యక్షులు కడుగుల రజని కుమార్, గోదావరి న్యూ చైతన్య ఆటో యూనియన్ అధ్యక్షులు మిర్చి మధు బాబులు నిరసన కార్యక్రమంలో రోడ్డున పడ్డ తమ కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఆటో కార్మికులు వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయ అధికారి రామకృష్ణ కి అందించారు. అనంతరం వంట వార్పు చేపట్టారు.

విద్యారంగ సమస్యలపై డిఈఓకు వినతిపత్రం

విశాలాంధ్ర-రాజోలు : రాజోలు నియోజకవర్గంలోని విద్యారంగ సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి సలీమ్ భాషాను ఆల్‌స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆస్వా) అధ్య క్షులు పోలిశెట్టి గణేష్ మంగళవారం కలసి వినతి పత్రం అందించారు. నియో జకవర్గంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రక్షిత మంచినీటి సదుపాయం సరిగా లేదని, క్రీడా మైదానాలు లేవని, చిన్నపాటివర్షానికి విద్యా ప్రాంగణాలు వర్షపు నీటితో నిండిపోతున్నాయని, వర్షాకాలంలో స్కూలు ప్రాంగణాలు దోమలతో నిండిపోతున్నాయని, పరిసరాలు శుభ్రంగా ఉండటంలేదని, సాని టేషన్ చేసి పిల్లలకు రోగాలు అంటకుండా కాపాడాలని, సెలవురోజుల్లో కూడా ప్రైవేట్ పాఠశాలలు స్కూలు నిర్వహిస్తున్నారని, ప్రైవేట్‌స్కూలు వాహ నాలు ప్రమాదకరంగా నడుపుతున్నారని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. వీటిపై తగుచర్యలు తీసుకోవాలని డీఈఓను కోరారు.

బాధితులకు శ్రీకాశీ అన్నపూర్ణదేవి సేవా సంస్థ సభ్యులు అండ

విశాలాంధ్ర-రావులపాలెం: రావు లపాలెం, అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహకారాన్ని అందించి అండగా నిలిచిన సేవా సంస్థ సభ్యులు మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పెంకుటిల్లు పూర్తిగా కాలి పోయి సర్వం కోల్పోయిన కొల్లి సత్యవతిని ఆమె కుమారులను కుటుంబ సభ్య లను మంగళవారం రావులపాలెంకు చెందిన శ్రీ కాశీ అన్నపూర్ణదేవి సేవా సంస్థ ఆధ్వర్యంలో సభ్యులు పరామర్శించి బాధిత కుటుంబాలకు రూ.30, 116ల చెక్కును ఆర్థిక సాయంగా అందజేశారు. బట్టలు, బియ్యం, నిత్యవసర సరుకులు, మంచం, టేబుల్ ఫ్యాన్ సంస్థ సభ్యులు అందజేశారు. అన్నపూర్ణ దేవి సేవా సంస్థ సభ్యుడు వెలగల కాశీరెడ్డి మంచాలు, పరుపులు, తలగడలు, దుప్పట్లను అందజేశారు. శ్రీకాశీ అన్నపూర్ణదేవి సేవా సంస్థసభ్యులు చేయూత నిస్తూ వారు నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలను అభినందించారు.

మోడరన్ ఐఐటీ విద్యార్థుల ఎడ్యుకేషన్ ఫీల్డ్ ట్రిప్

విశాలాంధ్ర-కాకినాడ/రామచంద్ర పురం : రామచంద్రపురం పట్టణానికి చెందిన ఎస్ఎంటిజి ఎండి మోడరన్ ఐఐటి స్కూల్ విద్యార్థులు మంగళ వారం ఎడ్యుకేషనల్ ఫీల్డ్ ట్రిప్ నిమిత్తం రాజమండ్రి, బొమ్మూరు, కడియం, ద్వార పూడి సందర్శిం చారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఆర్ ఉమాదేవి మాట్లాడుతూ, బొమ్మూరు పవర్ స్టేషన్ సందర్శన ద్వారా సైన్స్ పరిజ్ఞానాన్ని, గైట్ కళాశాల సందర్శన ద్వారా గణిత పరిజ్ఞానాన్ని, కడియం నర్సరీలు సంద ర్శన ద్వారా జీవశాస్త్ర పరిజ్ఞానాన్ని, ద్వారపూడి ఆలయాల సందర్శన ద్వారా ఆధ్యాత్మిక భావాన్ని విద్యార్థులు పొందాలనే ఉద్దేశంతో ఈ ఎడ్యుకేషనల్ ఫీల్డ్ ట్రిప్ ఏర్పాటు చేసినట్లు ఆమె అన్నారు. ఈ ప్రత్యేక కోర్సు వల్ల విద్యార్థి భవిష్యత్తులో ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పరీక్షల్లో ఉన్నతమైన ప్రతిభ చూపగలదని ఆయన అన్నారు. మోడరన్ హైస్కూల్ స్టాఫ్, ఐఐటి సెక్షన్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

హిజ్రాలకు పోటీ పరీక్షలు, నైపుణ్య అభివృద్ధిలో శిక్షణ

విశాలాంధ్ర - కాకినాడ : హిజ్రాలకు పోటీ పరీక్షలు నైపుణ్య అభివృద్ధిలో శిక్షణ ఇచ్చుటకు గాను 21వ సెంచరీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా శిక్షణ ఇచ్చుటకు గాను ముందుకు వచ్చి యున్నారు. ఈ శిక్షణ తీసుకోవడం ద్వారా రాష్ట్ర జాతీయ స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు హాజరగుటకు, ఐటీ, ఐటీఈఎస్ రంగా లలో ఉపాధి అవకాశాలు భవిష్యత్తు ఉపాధి అవకాశాలు పెంపొందించే ందుకు హిజ్రాలకు ఈ శిక్షణ కార్యక్రమాలు సహాయపడతాయి. సదరు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన దలచిన అభ్యర్థులు ఇంటర్మీడియేట్/డిగ్రీ విద్యార్హత కలిగి ఉండాలి. కాకినాడ, తూర్పు గోదావరి మరియు డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల పరిధిలోని ఆసక్తి గల హిజ్రాలు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు ఈ కార్యాలయమునకు, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సంభామూర్తి నగర్, కాకినాడ కార్యాలయమును సంప్రదించి దరఖాస్తు పొందవలసినది గాను, సదరు పూర్తి చేసిన దరఖాస్తును తిరిగి అదే కార్యాలయము నందు అందజేయ వలసినదిగా కోరడమైనది. ఇతర పూర్తి వివరాలకు 0884-2352303 ఫోన్ నెంబరుకు కార్యాలయపు పని వేళలలో సంప్రదించవలెను.

ఉత్తమ ఉపాధ్యాయురాలు స్వప్న దంపతులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : అవార్డు గ్రహీత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు పి స్వప్న దంపతులను మంగళవారం ప్రత్తిపాడు సరయు ఫంక్షన్ హాలులో మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి వి రాజబాబు, ఎంఈఓ 2 వై అచ్చిరాజు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వివి రమణ, మండల యూటీఎఫ్ అధ్యక్షులు కోడి శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజబాబు మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది రానున్న రోజుల్లో మరెన్నో అవార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. మండలంలోని వాకపల్లి గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్లో ఉపాధ్యాయురాలు స్వప్న అందించిన సేవలను ఉన్నతాధికారులు గుర్తించడం హర్షనీయమన్నారు. ఆమెను ఆదర్శంగా తీసు కొని ఉపాధ్యాయులు మెరుగైన విద్య బోధన సాగించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డిపట్ల రాజబాబు, యుటిఎఫ్ జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఆర్ రామలింగేశ్వర రావు, సిహెచ్ఎల్ గణేష్, ఎం రమణ, ఎం రాజుబాబు, జి ప్రసాద్ బాబు, సిహెచ్ సూర్యవతి, నాగేశ్వరరావు, శ్యామల, సీఆర్పీల రాష్ట్ర అధ్యక్షులు రాంజీ ప్రసాద్, ఉపాధ్యాయులు సుందర్‌రావు పాల్గొన్నారు.

22 నుంచి దసరా సెలవులు ఇవ్వాలి

ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయివర్మ

విశాలాంధ్ర-వీరవాసరం: సంప్రదాయాల ప్రకారం సెప్టెంబర్ 22 నుండి దసరా సెలవులు ఇవ్వవలసి ఉన్నదని, ఈ విషయాన్ని పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులకు, మంత్రి నారా లోకేష్‌కు ఎస్టీయూ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ ని ఎస్టీయూ ఏపీ పక్షాన ప్రాతినిధ్యం చేయవలసిందిగా ఎస్టీయూ జిల్లా శాఖ పక్షాన కోరడం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శి పెన్మెత్స ఆర్.వి.ఎస్. సాయివర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సెలవులు ప్రతి సంవత్సరం ఇచ్చే విధంగా సాంప్రదాయాలను అనుసరించి ఈ సంవత్సరం కూడా మహాలయ అమావాస్య మరుసటి దినం ఆశ్వయుజ మాస పాడ్యమి నుంచి అనగా ఈనెల 22 నుండి దసరా సెలవులు ఇవ్వాలని ఎస్టీయూ పక్షాన కోరుతున్నాము న్నారు. అయితే ప్రస్తుతానికి ప్రభుత్వం మాత్రం ఈ సంవత్సరం విడుదల చేసిన సెలవుల షెడ్యూల్లో 24వ తేదీ నుంచి మాత్రమే ఇవ్వడం జరిగిందని, కానీ సెప్టెంబర్ 22 నుండి దసరా సెలవులు ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారులను వారు పత్రికా ముఖంగా కోరారు.

శ్రీనివాసరావుకు దేగా ప్రభాకర్ సంతాపం

విశాలాంధ్ర - అమలాపురం : దివంగత కామ్రేడ్ నిమ్మ కాయల శ్రీనివాసరావు పార్థివ దేహాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్ మంగళ వారం సందర్శించి ఘన నివాళులర్పించారు. కె సత్తిబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లు బోయిన తాతా రావు తదితరులు హాజరయ్యారు. సీపీఐ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నా దేగా ప్రభాకర్ అమలాపురం వస్తే తిరిగి వెళ్ళే వరకు రాష్ట్ర నాయకునికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవడం పార్టీ క్రమ శిక్షణకు భంగం రాకుండా జాగ్రత్తలు తీసుకుని ముందుకు పోవడం, నిమ్మ కాయల శ్రీనివాసరావు సేవలను ఒకసారి మననం చేసుకొని శ్రీను కుటుంబ సభ్యుల పరామర్శించి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పార్టీ శాఖలు శ్రీనివాసరావు ఆలోచనలను ముందుకు తీసుకుపోవడమే శ్రీనివాసరావుకు నిజమైన నివాళి అని ప్రభాకర్ పేర్కొన్నారు.

సమాజ భవిష్యత్‌ను నిర్ణయించేది గురువులే

- రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

విశాలాంధ్ర-కాకినాడ : సమాజంలో గురువుల పాత్ర ఎంతో అమూల్యం అని అన్నారు. గురుపూజోత్సవం పురస్కరించుకుని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ, జిల్లా ఉత్తమ, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ 117 జీవో తెచ్చారన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో కేవలం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా బోధన ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచి క్రమశిక్షణ అవగాహన నైతిక విలువలతో కూడిన విద్యా బోధన ఉపాధ్యాయులు అందిస్తున్నారన్నారు. అలాగే నియోజక వర్గంలో 35 మోడల్ స్కూల్స్,మూడు హైస్కూల్స్ ఎంపీ చేయడం జరిగింది అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు నిరంతరం విజ్ఞాన కాంతులు వెదజల్లుతూ వారి ఉన్నతిలో ఉపాధ్యాయులు పాత్ర ఎంతో కీలకమన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయులను సత్కరించడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తాను అన్నివేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అనంతరం ఎంఈఓ తుమ్మల రంగారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పంతం నానాజీని ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతలక్ష్మి ఎంపీడీవో పసుపులేటి సతీష్ ఎంఈఓ రంగారావు. ఖాదీ బోర్డు డైరెక్టర్ శిరంగు శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆఫ్ నాలెడ్జితో కాదు... ఫుల్ నాలెడ్జితో సభకు రావాలి

- సర్వసభ్య సమావేశంలో సభ్యులపై తహసీల్దారు వ్యాఖ్యలు
- సభ నుంచి సభ్యుల వాకౌట్

విశాలాంధ్ర - ముదినేపల్లి : ఆఫ్ నాలెడ్జ్‌తో కాదు చట్టాలు తెలుసు కుని ఫుల్ నాలెడ్జ్‌తో సభకు రావా లని తహసీల్దార్ ఎస్.కె లతీఫ్‌పాషా చేసిన వ్యాఖ్యలకు ఎంపీపీ రామి శెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ , వైస్ ఎంపీపీ రాచూరి రాధ, పలువురు సభ్యులు ఆగ్రహంతో సభ నుండి వాకౌట్ చేసి మం డల పరిషత్ ప్రాంగణంలో నిరసనకు దిగారు. మంగళవారం జరిగిన ముదినే పల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఈ ఘటన చోటుచేసు కుంది. సభ ప్రారంభంలో మూడు శాఖలపై అధికారులు సమాచారాన్ని వివరి ంచారు. ఈదశలో చినకామనపూడి సర్పంచ్ చిట్టూరి నాంచారయ్య చినకా మనపూడి లో 2.10 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉందని, ఈ సమ స్యను పరిష్కరించాలని రెవిన్యూ అధికారికి విన్నవించగా సమస్యను పరిష్కరి ంచకుండా తప్పుదారి పట్టించారని సదరు సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేయగా దీనికి బదులిస్తూ సభ్యులైనా చట్టాలు తెలుసుకోవాలని ఆఫ్ నాలెడ్జ్‌తో కాదు ఫుల్ నాలెడ్జ్‌తో రావాలని అనడంతో ఎంపీపీ, శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వే శ్వరరావు, తహసీల్దార్‌ను వెళ్ళనీయకుండా క్షమాపణ చెప్పాలని నిల దీశారు. సభ్యులు మాట్లాడుతూ తహసీల్దారుకు ఏ సమస్య విన్నవించినా ఇదే ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తహసీల్దారును సస్పెండ్ చేయాలని ఎం పీపీ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. మండలంలోని సమస్యలు పరిష్కారం చూపకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం సభ్యులను అవమాన పరచడమేనన్నారు.ఈ సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తహసీ ల్దార్ క్షమాపణతో నిరసన విరమణ తహసీల్దార్ క్షమాపణ చెప్పాలంటూ మండల పరిషత్ ప్రాంగణంలో భీష్మించుకు కూర్చొని గంట పాటు నిరసన చేయగా వారి వద్దకు వచ్చిన తహసీల్దార్ సభలో తాను చెప్పిన దాన్ని మరో రకంగా భావిస్తే అందుకు విచారిస్తున్నానని అనడంతో సభ్యులు నిరసన విరమించారు.

ఏఐఎస్ఎఫ్ నుంచి కందేవల్లి శివ తొలగింపు

విశాలాంధ్ర-ఏలూరు : ఏఐఎస్ఎఫ్ కొయ్యల గూడెం మండల అధ్య క్షుడిగా పనిచేసిన కందేల్లి శివను ఏఐఎస్ ఎఫ్ నుంచి, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.శివకుమార్, జిల్లా కోశాధికారి యం.క్రాంత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాను ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకుడు అని ఇకనుంచి ఎక్కడ చెప్పుకున్నా అతను ఏఐఎస్ఎఫ్ కు చెందిన వాడు కాదని అధికారులు, నాయకులు విద్యార్థులు గమనించాలని శివకుమార్, క్రాంతి కుమార్ తెలిపారు. నేటి నుండి ఏఐఎస్ఎఫ్‌తో కందెల్లి శివకు ఎటువంటి సంబంధం లేదని ఆ ప్రకటనలో తెలిపారు.

నూతన పరిపాలనాధికారిని కలిసిన పాత్రికేయులు

విశాలాంధ్ర - యానాం : యానాం నూతన పరిపాల నాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారి అంకితకుమా ర్‌ను సోమవారం సాయం త్రం మర్యాదపూర్వకంగా కలిసిన యానాం రిపోర్టర్స్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘ సభ్యులు. స్థానిక పరిపాలన అధికారి కార్యాలయంలో ఈ మేరకు అంకిత కుమార్‌ని కలిసి దుశాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అంకిత కుమార్ మాట్లా డుతూ ప్రజా సంక్షేమం, అధికారిక కార్యక్రమాలలో తప్పనిసరిగా మీడియాకు సమాచారాన్ని అందిస్తానని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రజలకు సకాలంలో చేరేలా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని విలేకరు లతో మాట్లాడారు. సంఘం అధ్యక్షులు దున్నా చక్రవర్తి, గౌరవ అధ్యక్షులు కేతా పణి, ఉపాధ్యక్షులు కొమిరెడ్డి బద్రి, ప్రధాన కార్యదర్శి లంక వెంకన్న బాబు(బంగారం), కోశాధికారి మేడిశెట్టి గిరిబాబు, కార్యదర్శి విత్తనాల వెంకటేశ్వరరావు, సహకారదర్శి గణేష్, సభ్యులు రెడ్డి సత్యశంకర్, టోట శ్రీనివాస్, కొప్పిశెట్టి బుజ్జి, టీవీ9 రాజు, పొనుగుమట్ల అశోక్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి

విశాలాంధ్ర - ఉంగుటూరు: మంచినీరు బోర్లు పాడైపోవడ తో తాగునీరు సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని, కొత్త బోర్లకు నిధులు మంజూరు చేయాలని పల పురు సర్పంచులు మండల సమావేశంలో గళ మెత్తారు. స్థానిక మండల పరిషత్ హాలులో మంగళ వారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గంటా శ్రీ లక్ష్మీ అధ్యక్షతన జరిగింది. అక్కు పల్లి గోకవరం శివారు గోపరాజుపాడు గ్రామంలో మంచి నీరు బోరు పాడైపోయిందని, ప్రజలు తాగునీటికి నానా ఇబ్బందులు పడుతు న్నారని ఆ గ్రామ సర్పంచ్ మిద్దె సత్యవతి అన్నారు. చేబ్రోలు వైయస్సార్ కాలనీలో మంచినీరు బోరు పాడైపోయిందని కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ రాందే లక్ష్మి సునీత పేర్కొన్నారు. మంచినీరు బోరుకు నిధులు మంజూరు చేసి తాగునీరు సమస్య పరిష్కరించాలని ఆయా గ్రామ సర్పంచులు కోరారు. అప్పారావుపేట సర్పంచ్ తానంకి ఆంజనేయులు మాట్లా డుతూ తమ గ్రామం చిన్న పంచాయతీ అని, ఆదాయం లేదని అభివృద్ధికి ప్రభుత్వ నిధులు కేటాయించాలని కోరారు. రాచూరు గ్రామంలో ప్రోటోకాల్ పాటించకుండా తనను అన్నివిధాల అవమానం చేస్తున్నారని ఆ గ్రామ ఎంపీ టీసీ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి సూర్యనారాయణ సమావేశ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీవో మనోజ్ మాట్లాడుతూ ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, మళ్లీ ఇటువంటి సంఘటన జరగకుండా చూస్తానన్నారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పట్ల అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.పూర్ణచంద్ర ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామారావు, పంచాయతీ రాజ్ ఏఈ కృష్ణమోహన్, ఏపీవో వెంకటరమణ, ఏపీఎం ప్రభా వతి, కాగుపాడు పీహెచ్ఈ వైద్యురాలు డాక్టర్ మానస, హౌసింగ్ ఏఈ సతీష్, విద్యుత్తు ఏఈలు వేణు, శ్రీరామ్, పశు వైద్యాధికారి శిరీష, పాల్గొన్నారు.

పోలీసులపై దాడి కేసులో నిందితులు అరెస్టు

విశాలాంధ్ర -రాజమండ్రి సిటీ : ఇటీవల నైట్ పెట్రోలింగ్ జరుపుతున్న పోలీసు సిబ్బంది పై దాడి చేసిన నిందితులను ఇరవై నాలుగు గంటలలోనే అరెస్టు చేసినట్టు సౌత్ జోన్ డిఎస్పి శ్రీమతి ఎస్. భవ్య కిషోర్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో తెలిపారు. ఈనెల 7వ తేదీ రాత్రి 11.40గంటల ప్రాంతంలో రెండో పట్టణ పోలీస్ సిబ్బ ంది నాగబాబు, కాశీలు గస్తీ తిరుగుతుండగా, కోటిపల్లి బస్టాండ్ వెనుక సోనో విజన్ షోరూమ్ సమీ పంలో ముగ్గురు నిందితులు తాగి గొడవ పడుతు న్నారని, వారిని గమనిం చిన బీట్ పోలీసులు, వారిని ఆపగా,వారు ముగ్గురు సదరు బీట్ సిబ్బందిపై దాడి చేసి గాయపరచినట్లు ఆమె తెలిపారు. ఈమేరకు రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, ఇరవై నాలుగు గంటల్లోనే సదరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. వీరు ముగ్గురిలో పాతతుంగపాడుకు చెందిన కట్టుంగా హరీష్, రాజవోలుకు చెందిన కర్రి దుర్గా సూర్య ప్రసన్నకుమార్, రాజమండ్రి రూరల్ సంజీవ్ నగర్‌కు చెందిన ములపర్తి వినోద్ ఉన్నట్లు, వీరిని సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో రాజమహేంద్రవరం ఈస్ట్ రైల్వే స్టేషన్ దగ్గర అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఆమె వెల్లడిం చారు. రెండో పట్టణ ఎస్ఐ టీఎన్ వివిఎస్ శ్యామ్ సుందర్, హెడ్‌కానిస్టేబుళ్ళు ఆర్. రఘురామ్, ఎంవీవీ. భానుమూర్తి, ఈ దర్యాప్తు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-చాగల్లు : ఉచిత బస్సుల ప్రయాణం వల్ల మా ఉపాధి కోల్పోతు న్నామని ఆటో డ్రైవర్స్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక చాగల్లు మెయిన్ బజార్‌లో జై విజయ దుర్గ ఆటో ఓనర్స్ అండ్ ఆటో డ్రైవర్స్ హెల్పర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా మహిళల కోసం శ్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు కార్యక్రమం వలన ఆటో డ్రైవర్స్ ఉపాధి కోల్పోయామని , రాష్ట్ర ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని ఇచ్చిన హామీ నిలబెట్టాలని కోరారు. జీవో 21 సెంబర్ వల్ల పనులు భారం అధికంగా ఉంటుందని కొత్త పద్ధతి రద్దు చేసి పాత పద్ధతి అమలు చేయాలని డిమాండ్ చేశారు.